

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 24 | కర్నూలు | ఆదివారం 16 ఫిబ్రవరి 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# సేవాలాల్ మార్గం ఆచరణీయం

## జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు



అమరావతి,ఫిబ్రవరి15 సంత్ సేవాలాల్ ఎపిలో పుట్టినా.. ఇతర రాష్ట్రాల్లో ఎక్కువ సేవ చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మహాత్మగాంధీ కంటే ముందే సంత్ సేవాలాల్ అహింస పాటించారని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో చంద్రబాబు పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ అహింస సిద్ధాంతం బోధించారని తెలియజేశారు. ఈనాడు మనం ఆచరిస్తున్న ఆర్థిక విధానాలు ఆయన అప్పుడే బోధించారని, సంత్ సేవాలాల్ మార్గంలో ప్రయాణిస్తే అం దరికి మేలు జరుగుతుందని సిఎం చెప్పారు. అందరి మనోభావాలను కాపాడుతూ నే కూటమి సర్కారు పనిచేస్తుందని, పేదలు, ప్రత్యేకంగా గిరిజ చేసిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కు తుందని వెల్లడించారు. గిరిజన ల్లోని వెనుకబాటును తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజన చట్టాలను కూటమి ప్రభుత్వం కాపాడుతుందని పేర్కొన్నారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ అనే సిద్ధాంతాలతో కూట మి ప్రభుత్వం పని చేస్తోందని, తండాల మందిని రాజకీయంగా ప్రోత్సహి ంచామని చంద్రబాబు స్పష్టం చేశారు.

# రుషికొండ కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు

## అధికారుల తీరుపై మండిపడ్డ మంత్రి పయ్యావుల



అమరావతి,ఫిబ్రవరి15 : రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు వ్యవహారంపై ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు ఎందుకు చెల్లించారంటూ ఆర్థిక శాఖ ఉన్నతాధికారులపై మండిపడ్డారు. దీనిపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అదే సంస్థ చేపట్టిన వేరే పనులకు బిల్లులు చెల్లించినట్లు అధికారులు వివరణ ఇచ్చారు. వేరే బిల్లులైనా సరే.. ఎందుకు చెల్లించారని అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో దీని గురించి చెప్పినా.. వినకుంటే ఎలా అంటూ అసహనం వ్యక్తం చేశారు. ఈ కాంట్రాక్టర్‌కు ఏయే పనులకు బిల్లులు చెల్లించారో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. చెల్లింపుల కోసం ఎవరైనా సిఫార్సు చేశారా? సొంత నిర్ణయమా? అంటూ ప్రశ్నించారు. ఆ కాంట్రాక్టర్ చేపట్టిన ఏ పనులకైనా ఇకపై చెల్లింపులు చేయొద్దని మంత్రి స్పష్టం చేశారు. సీఎం లేదా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. రుషికొండపై జగన్ సర్కార్ చేపట్టిన నిర్మాణాలపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. గత ప్రభుత్వం రుషికొండ ప్యాలెస్ నిర్మాణాలు చేపట్టడంతో మరోసారి ఇది హాట్ టాపిక్ అయ్యింది. అయితే రుషికొండ ప్యాలెస్ నిర్మాణ కాంట్రాక్టర్‌కు బిల్లుల చెల్లింపు వ్యవహారంపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ (ఖజాజీలబ్గీ÷జీ ఐబరజీల) సీరియస్ అయ్యారు. రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టర్‌కు ఎందుకు బిల్లులు చెల్లించారని ఆర్థిక శాఖ ఉన్నతాధికారులపై పయ్యావుల మండిపడ్డారు. రుషికొండ ప్యాలెస్ కాంట్రాక్టర్‌కు బిల్లులు ఎందుకు చెల్లించారో వివరణ ఇవ్వాలని మంత్రి పయ్యావుల ఆదేశాలు జారీ చేశారు. రుషికొండ ప్యాలెస్ నిర్మాణ పనుల బిల్లులను చెల్లించలేదని అధికారులు వెల్లడించారు.

# ఆందోళన కలిగిస్తున్న సైబర్ నేరాలు

ఎవిడెన్స్‌పై సమన్వయం చేసుకుని పని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసు శాఖ, న్యాయ శాఖ మధ్య సమన్వయం ఉండాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఒక గౌరవమైన వృత్తిలో న్యాయ వ్యవస్థ ఉందని.. పోలీసులు, లాయర్లను చూసి ఇప్పుడు గర్వపడుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో సైబర్ నేరాలు మరింత ఎక్కువగా జరుగుతాయని తెలిపారు. ప్రస్తుతం దొంగలు.. మన కన్నా షార్ప్ గా ఉన్నారు. డిజిటల్ ఎవిడెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుంది. సైబర్ నేరాలు బాగా పెరుగుతున్నాయి. లాయర్లు, డాక్టర్లు, పోలీసులు కూడా సైబర్ క్రైంలో చిక్కుకున్నారు. ఈజీ మని కోసం జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. డిజిటల్ క్రైం, డిజిటల్ ఎవిడెన్స్‌పై అవగాహన ఉండాలని చెప్పుకొచ్చారు. నిందితులకు శిక్ష పడే విషయంలో కాలయాపన జరుగుతోందన్నారు. ఏదైనా ఒక నేరం జరిగి కేస్ వస్తే లీగల్ టీం పోలీసు డిపా÷-టం÷-మెంట్‌కు సపోర్ట్ చేస్తే ఎందుకు శిక్షలు ఆలస్యం అవుతాయని అన్నారు. ఎవిడెన్స్ కలెక్ట్ చేసే విషయంలో జాగ్రత్తలు ముఖ్యమని వెల్లడించారు. న్యాయవ్యవస్థకు గౌరవం ఇవ్వాలంటే పోలీసులకు కూడా న్యాయవాదులు అంతే గౌరవం ఇస్తే న్యాయం త్వరగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. విజయనగరం జిల్లాలో ఆరు నెలల చిన్నారిపై అత్యాచారం జరిగిందని.. మూడు నెలల్లోనే నిందితుడికి 25 సంవత్సరాల జైలు శిక్ష పడిందన్నారు. పోలీస్ న్యాయ వ్యవస్థ సక్రమంగా పని చేయడం వల్ల ఇది సాధ్యం అవుతుందని చెప్పారు. ఇంట్లో టీవీ, ఫ్రిజ్ ఉన్నట్టే సీసీ టీవీ కూడా ఉండాలన్నారు. డ్రోన్ సహాయంతో ట్రాఫిక్ జామ్‌పై దృష్టి పెట్టామని..ట్రాఫిక్ కంట్రోల్‌కు డిజిటల్ టెక్నాలజీ వాడుతున్నామన్నారు. ఏదైనా కష్టం వస్తే పోలీసులు గుర్తొస్తున్నారని అంతవరకు సంతోషమన్నారు. పబ్లిక్‌కు అర్థమయ్యే భాషలో ప్రాసిక్యూటర్లు కూడా మాట్లాడితే కేసు ఏంటి అనేది అర్థం అవుతుందని తెలిపారు. న్యాయవాదులు, పోలీసులు కలిసి పని చేస్తే తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. న్యాయవ్యవస్థకు పోలీసుల సహకారం తప్పకుండా ఉంటుందని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.ఇదిలావుంటే వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్ట్‌పై హోంమంత్రి అనిత స్పందించారు. వంశీ తప్పు చేసినట్లు అన్ని ఆధారాలు ఉన్నాయని.. ఆధారాలతో వంశీని అరెస్టు చేసి పోలీసులు జైలుకు పంపారని తెలిపారు. దళితుడిని భయపెట్టి బెదిరించి వంశీ కిడ్నాప్ చేయించారన్నారు. డీజీపీ ఆఫీసు పక్కనే ఉన్న టీడీపీ ఆఫీసుపై దాడి జరిగితే కనీసం రక్షణ కల్పించలేదని అన్నారు. సీఎంను తిడితే బీపీ పెరిగి దాడి చేశారని నాడు జగన్ చెప్పాడరని.. వంశీ అరెస్టుపై నీతి కబుర్లు సత్య వర్ధన్ బ్రదర్ వచ్చి వంశీని బెదిరించి బలవంతంగా అఫిడవిట్ దాఖలు చేశారని చెప్పారని.. జగన్ తెగ బాధ పడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతున్నారన్నారు. గత 5 ఏళ్లు టీడీపీపై అబద్ధపు కేసులు పెట్టారని, దాడులు చేశారని గుర్తు చేశారు. 'మేము రివేంజ్ తీర్చుకోవాలని అనుకుంటే ఇన్ని నెలలు సమయం తీసుకోమని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

## నెల్లూరు జిల్లాలో పర్యటించిన

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు





### స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో పాల్గొన్న ముఖ్యమంత్రి దూపుగుంట గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన చంద్రబాబు నాయుడు



శ్రీ చక్ర ప్రతినిధి నెల్లూరు ఫిబ్రవరి 15నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛాంధ్ర ,స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు నెల్లూరు జిల్లా కందుకూరు నియోజవర్గంలోని దూబగుంట గ్రామ పర్యటన కు రావడంతొ గ్రామమంతా చంద్రోత్సాహంతొ తొణికిసలాడింది. ఎటువంటి ఆర్భాటాలకు తావు లేకుండా సామాన్య వ్యక్తిలా రాష్ట్ర ముఖ్యమంత్రి తమ గ్రామం నలుచెరుగులా పర్యటించడంతో గ్రామస్తులు ఆనందపరవశులయ్యారు. తొలుత దూబగుంట గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన ముఖ్యమంత్రి గ్రామంలో భీమని హరికృష్ణ ఇంటిలో ఇంకుడుగుంతను పరిశీలించి ఆయా వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మరో గ్రామస్తురాలు గొర్రెపాటి సుశీల ఇంటి వద్ద ఆగి తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరిస్తున్నారా అని విచారిస్తూ ముందుకు సాగారు. అదే దారిలో ఎన్ సి సి విద్యార్థులు చక్కగా వరుస క్రమంలో నిలబడి ముఖ్యమంత్రి ని సాదరంగా గౌరవించారు. అనంతరం బెల్లంకొండ వెంకటేశ్వర్లు అనే ముదుసలి ఇంటి వద్ద ఆగి వారిని పరామర్శించిన ముఖ్యమంత్రి ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ అందుతుందాయని ఆరా తీశారు. వారు సేంద్రీయ పద్ధతిలో సాగుచేసిన అరటిపండ్ల గెలను ముఖ్యమంత్రికి ఆప్యాయంగా అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి దూబగుంట కుంట వద్ద ప్లాంటేషన్ ను పరిశీలించి గ్రామ మహిళలు ఆత్తింటి గోవర్ధిని, సుమలత,రమాదేవి, వీణ, భారతి లతో ముఖ్యమంత్రి మాట్లాడారు. సుమలత మాట్లాడుతూ పరిశుభ్రతను పెంపొందించడానికి స్వచ్ఛాంధ్ర 5 సూత్రాలైన వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార పరిశుభ్రత, ఇల్లు, పరిసరాల పరిశుభ్రత, నీరు, గాలి పరిశుభ్రత, సామాజిక పరిశుభ్రత తదితర అంశాలను తాను ఆచరించడమే కాకుండా గ్రామస్తులకు సైతం అవగాహన కల్పిస్తున్నానన్నారు. దాంతో ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేస్తూ అందరూ ఇటువంటి చైతన్యం కలిగి ఉండాలన్నారు. గ్రామస్తులతొ ఆప్యాయంగా గడిపిన ముఖ్యమంత్రి అనంతరం బస్ లోనే భోజనం చేసి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఏర్పాటు చేసిన ప్రజలతొ ముఖాముఖి కు తరలివెళ్లారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, సి డి యం ఎ సంపత్ కుమార్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ, మాజీ శాసన సభ్యులు దివి శివరాం పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా







నంద్యాల, ఫిబ్రవరి 15:-రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై నంద్యాల జిల్లాను స్వచ్ఛత జిల్లాగా రూపొందించేందుకు తమ వంతు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం ఉదయం మహానంది మండలం గాజులపల్లి, అయ్యలూరు గ్రామాలలో, మధ్యాహ్నం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో పాల్గొన్నారు. పాణ్యం మండలం భూపనపాడు గ్రామంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని పారిశుధ్ధ్య చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మహానంది మండలం గాజులపల్లి, అయ్యలూరు గ్రామాల్లో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా పారిశుద్ధ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, పబ్లిక్ స్థలాలలో ముమ్మర పారిశుధ్ధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించారు. కలెక్టర్ తో పాటు అన్ని స్థాయిల అధికారులు, ప్రజలు స్వచ్ఛత కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ, దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఈ క్రమంలో ప్రతినెలా మూడో శనివారం 'స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్' కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా నెల కొకటి చొప్పున 12మాసాలకు 12 అంశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ఫిబ్రవరి మాసంలో "వనరు-మూల వనరు" అంశంతో స్వచ్ఛ కార్యక్రమాలను పాటిస్తున్నామన్నారు.

# సంపాదకీయం

## వాణిజ్య యుద్ధం తప్పదా....

అమెరికా కొత్త అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు విధించడంతో ఆయా దేశాలు దీటుగా స్పందిస్తున్నాయికెనడా, మెక్సికో నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 25 శాతం, చైనాపై అదనంగా 10 శాతం సుంకం విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల నిర్ణయం తీసుకున్నారు.దీంతో కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో అమెరికా వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. అమెరికా సుంకాలకు సిద్ధంగా ఉన్నామని ట్రూడో చెప్పారు.మరోవైపు మెక్సికో, చైనా కూడా అమెరికా ప్రభుత్వ నిర్ణయానికి దీటుగా అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించాయి.వ్యవస్థ, ధరలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని ట్రూడో అభిప్రాయపడ్డారుకెనడాకు సంబంధించిన చాలా వస్తువులపై 25 శాతం సుంకం విధించనున్నట్లు అమెరికా ధృవీకరించింది. ఇంధనంపై 10 శాతం సుంకం కూడా విధిస్తున్నారు, ఫిబ్రవరి 4 నుంచి ఇవి అమలులోకి రానున్నాయి.కెనడా, మెక్సికో సరిహద్దుల నుంచి అమెరికాకు ఫెంటానిల్ డ్రగ్ వస్తోందని ట్రంప్ పదే పదే ఆరోపిస్తున్నారు.ఫెంటానిల్ కారణంగా అమెరికా ఈ నిర్ణయం తీసుకుందా? అని విలేఖరులు ప్రశ్నించగా ట్రూడో స్పందిస్తూ.. అమెరికా–కెనడా సరిహద్దు 'ప్రపంచంలోని అత్యంత సురక్షితమైన, బలమైన వాటిలో ఒకటి' అన్నారు.కెనడా, మెక్సికో, చైనానుంచి అమెరికాకు దిగుమతయ్యే అన్ని రకాల వస్తువులపై సుంకాలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం ద్వారా కొత్త రకం వాణిజ్య యుద్ధానికి అగ్రరాజ్యాధిపతి డొనాల్డ్ ట్రంప్ తెరతీశారు. ఇప్పటికి సుంకాల పెంపు ఈ మూడు దేశాలకే పరిమితమైనా, రాగల కాలంలో భారత్‌తోపాటు మరికొన్ని దేశాలకూ వర్తింపజేసే ప్రమాదం కనబడుతోంది. అధ్యక్షపదవిలోకి వచ్చీరాగానే కొలంబియాపై సుంకాల మోత మోగించిన ట్రంప్, ఆ తర్వాత తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. ఇప్పుడు చిరకాలంగా తమతో వాణిజ్య భాగస్వాములుగా కొనసాగుతున్న మెక్సికో అండ్ కో పై ముందూవెనకా ఆలోచించకుండా సుంకాలు విధించడంతో అమెరికా వాణిజ్య విధానం విమర్శలకు గురవుతోంది. సుంకాల విధింపునకు ట్రంప్ చెబుతున్న కారణాలు వాణిజ్యానికి సంబంధం లేనివే కావడం గమనార్హం.కెనడా, మెక్సికో దేశాలు అక్రమ వలసలను అరికట్టటం లేదని, నిషేధిత ఫెంటానిల్ మాదకద్రవ్యం అమెరికాలోకి అక్రమంగా తరలిస్తున్న ముఠాలకు చైనా ముకుతాడు వేయడం లేదన్నవి ట్రంప్ చెబుతున్న కారణాలు. కెనడా, మెక్సికోలు అమెరికాకు దీర్ఘకాలిక మిత్రదేశాలు మాత్రమే కాదు, అమెరికాకు జరిగే ఎగుమతుల్లో చైనా తర్వాత ఈ రెండింటిదే సింహభాగం. ఈ దేశాలనుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం చొప్పున సుంకాలు విధించిన ట్రంప్, చైనా ఉత్పత్తులపై 10 శాతం సుంకాలు వడ్డించారు. పైగా, సుంకాల విధింపునకు జాతీయ ఆర్థిక అత్యయిక స్థితిని విధించడం గమనార్హం. అమెరికాకు అక్రమంగా వలస వచ్చినవారి వల్ల స్వదేశీయుల ప్రయోజనాలు దెబ్బతింటున్న మాట వాస్తవం. అలాగే చైనానుంచి అక్రమ మార్గంలో వస్తున్న ఫెంటానిల్ కారణంగా అమెరికన్ యువత ప్రాణాలమీదకు తెచ్చుకుంటోందన్న ఆయన ఆక్రోశం కూడా అర్థం చేసుకోదగినదే. అయితే, చర్చల ద్వారా పరిష్కరించుకుంటే సమసిపోయే ఈ సమస్యలను భూతద్దంలోంచి చూడటమే ట్రంప్ చేస్తున్న పొరబాటు. తాను అధికారంలోకి వచ్చాక నిత్యావసర ధరలు, వాహనాలు, చమురు ధరలను భూమార్గం పట్టిస్తానంటూ నమ్మబలికిన ట్రంప్, ఇప్పుడు అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తూండటమే విచిత్రం.సుంకాల పెంపువల్ల అక్రమ వలసలు ఏమాత్రం తగ్గుతాయో, ఫెంటానిల్ అక్రమ రవాణాకు ఏమేరకు ముకుతాడు పడుతుందో తెలియదుగానీ, ట్రంప్ మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధం వికటిస్తే, ధరలు భారీగా పెరిగి, ద్రవ్యోల్బణానికి దారితీసే ప్రమాదం లేకపోలేదు. ట్రంప్ నిర్ణయం వల్ల ప్రస్తుతం 2.9 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం మరో 0.4 శాతం పెరిగే ప్రమాదం ఉందని ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికన్లను రక్షించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతూనే, వారు కొంత ఇబ్బంది పడే అవకాశాలు లేకపోలేదని అగ్రరాజ్యాధినేత స్వయంగా అంగీకరించడం గమనార్హం. తమ దేశం అన్ని రంగాల్లోనూ స్వయం సమృద్ధమనే ధీమాతో ఆయన ఉన్నట్లుగా కనబడుతోంది. కానీ, పేరుకు అగ్రరాజ్యమే అయినా చమురు సహా పలు ఉత్పత్తుల కోసం అగ్రరాజ్యం అనేక దేశాలపై ఆధారపడుతోందన్నది తోసిపుచ్చలేని నిజం. చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవడం ప్రజాస్వామిక దేశాలు అనుసరించే ప్రాథమిక సూత్రం. అయితే డొనాల్డ్ ట్రంప్‌కు చర్చలపై అంతగా నమ్మకం ఉన్నట్లు కనబడదు. దూకుడుగా ప్రవర్తించడం.బెదిరింపుల ద్వారా, ఆంక్షలు విధించి కట్టడి చేయడంద్వారా ఎదుటివారిని దారికి తెచ్చుకోవాలన్నది ఆయన సిద్ధాంతం. తాను అధికారంలోకి రాకముందే యుద్ధానికి ముగింపు పలకాలంటూ ఇజ్రాయెల్, హమాస్‌లను హెచ్చరించడాన్ని ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. సుంకాల పెంపుపై ప్రపంచ వాణిజ్య సంస్థకు ఫిర్యాదు చేస్తామని చైనా హెచ్చరించింది.

# కాజులూరు ఎంపీడీవో ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర




కాజులూరు, ఫిబ్రవరి 15(శ్రీచక్ర) కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించ తలపెట్టిన "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్' కార్యక్రమము మండల పరిషత్ అభివృద్ధి అధికారి జే.రాంబాబు ఆధ్వర్యంలో కాజులూరు గ్రామములో ఒక వేడుకల నిర్వహించారు . కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత మీద అవగాహన ర్యాలీ తోపాటు ప్రజలందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.అలాగే తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి వేర్వేరు డస్ట్ బిన్ లలో వెయ్యాలని ప్రజలకు ఈసందర్భంగా అవగాహన కల్పించడం జరిగింది. ఓ హెచ్ ఎస్ ఆర్ టాక్స్ పారిశుధ్య సిబ్బంది చేత శుభ్రపరచడం వంటి పనులు చేయించారు.అదేవిదంగా గ్రామములో ఉన్న ప్రతి వ్యాపార దుకాణాలకు సందర్శించి పరిశుభ్రత మీద అవగాహన కల్పించి చెత్తను డబ్బాలలో వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో మండల సిబ్బంది,ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో , సిబ్బంది,గ్రామ పంచాయితీ, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది ,గ్రామ ప్రజలు హాజరై భాగస్వాములు అయ్యారు.



# మార్చి 8 తేదీన జరిగే మెగా లోక్ అదాలత్ లో ఎక్కువగా కేసులు రాజీ అయ్యేలా చూడాలి



-నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) జి. గంగ రాజు.

నరసాపురం ఫిబ్రవరి 15 (శ్రీచక్ర )వచ్చేనెల 8 వ తారీకున జరిగే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ చేసి కక్షిదారులకు సమన్యాయం అందించుటలో న్యాయవాదులు భాగస్వామ్యం కావాలని,నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) జి. గంగ రాజు పేర్కొన్నారు శనివారం న్యాయవాదులు కార్యవర్గం కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.. న్యాయవాదులు కూడా తమ తమ కక్షిదారులకు లోక్ అదాలత్ యొక్క ముఖ్య ఉద్దేశం ను వివరించాలన్నారు. రోజూ కోర్ట్ లో జరుగుచున్న మధ్యవర్తిత్వం ను సద్వినియోగం చేసుకొని కక్షిదారులకు సమన్యాయం అందించుటకు న్యాయవాదులు పూర్తి సహకారాన్ని అందించాలని న్యాయవాదులకు సూచనలిచ్చారు . ఈ కార్యక్రమంలో అధనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె. శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చేగొండి బాలాజీ, కార్యదర్శి రంపా పుల్లాజి, ట్రెజరర్ పి. శ్రీనివాస్ మరియు కార్యవర్గ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ప్రతి వైద్యుడు రోగులు ఎడల మానవత్వంతో వ్యవహరించాలి



వైద్య వృత్తిలో క్యారెక్టర్ కు ఎంతో ప్రాధాన్యత ఉంటుందని డాక్టర్ల కి ఎథిక్స్ పై అవగాహన కార్యక్రమము లో కార్డియోథరాసిక్ విభాగాధిపతి డాక్టర్ సి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కర్నూలు మెడికల్ కళాశాలలో హౌస్ సర్జన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు వైద్య వృత్తిలో ఎథిక్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి వైద్యుడు ఏపీ మెడికల్ కౌన్సిల్లో రిజిస్ట్రేషన్ విధిగా చేసుకోవాలని ప్రాక్టీస్ చేసే ప్రతి వైద్యుడు తన రిజిస్టర్ నంబర్, డిగ్రీ లను చేయాలని బోర్డు పై చూపాలని తన ప్రిస్క్రిప్షన్లో మందు యొక్క పేరును రాయాలని కంపెనీ పేరు కాదని తెలిపారు.. అత్యవసర పరిస్థితుల్లో ఏ రోగైనా తన వద్దకు వస్తే విధిగా వారికి సేవ చేయాలని తన విభాగం కాదని వెనక్కి పంపి రాదని ప్రథమిక చికిత్స చేసి నిర్దేశిత విభాగానికి పంపాలని తెలిపారు. ప్రతి వైద్యుడు వైద్య సేవలు రికార్డును కనీసం మూడు సంవత్సరాలు మెయింటైన్ చేయాలని రోగికి తన వైద్య సేవల రికార్డును పొందే హక్కు ఉంటుందని రోగి అడిగిన 72 గంటల లోపుల అతని రికార్డు తనకు ఇవ్వాల్సివుంటుంది అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ మాట్లాడుతూ ప్రతి వైద్యుడు విలువలతో కూడిన వైద్యం చేయాలని రోగులు ఎడల గౌరవభావం ఉండాలని అన్నారు. రోగులకు అందించిన వైద్య సేవలు విషయంలో ప్రతి సేవలు రికార్డు చేయడం ఎంతో అవసరమని అది అత్యవసర సమయాల్లో వైద్యులకి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైద్యులు రోగికి సేవలు అందించే విషయం ప్రతిదీ తెలియచేయాలని అది వారి హక్కుని అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో రోగి బంధువులకు వాస్తవ విషయాలు తెలియజేయాలని వారి అనుమతితోనే తదుపరి చర్యలకు ముందుకు వెళ్లాలన్నారు. కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరి చరణ్ మాట్లాడుతూ వైద్య సేవలో విలువలు చాలా ముఖ్యమని ప్రతి వైద్యుడు తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌస్ సర్జన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సాపురం ఉప కారాగారాన్ని పర్యవేక్షించిన ఉమ్మడి జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్





నరసాపురం ఫిబ్రవరి 15( శ్రీ చక్ర )ఉమ్మడి జిల్లాల న్యాయ సెవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ శనివారం నర్సాపురం ఉప కారాగారాన్ని పర్యవేక్షించి, నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు, అనారోగ్యంగా ఉన్న వారికి అందించే వైద్య సదుపాయాలు తదితర విషయాలను ముద్దాయిలకు అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సలహాదారులు జైల్ ముద్దాయిలకు అందించే న్యాయ సహాయం పై ఆరా తీశారు. జైల్ ప్రాంగణంలో ఉన్న ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని తెలిపారు. జైల్ ముద్దాయిలకు నియమించబడిన ఉచిత న్యాయ సలహాదారులందరూ భాధ్యతగా పని చేయాలని ఈ సందర్భంగా మాట్లాడారు. వంటశాల, స్టోర్ రూం ను, తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం అధనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె. శ్రీనివాస్, ఉప కారాగారం పర్యవేక్షణాధికారి టి. అప్పారావు, జైల్ సిబ్బంది, ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్, పి.ఎల్.వి. డి. వరలక్ష్మి లీగల్ ఎయిడ్ కౌన్సెల్ డి . నరసింహరాజు, భీమవరం కోర్ట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ,జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల మెడికల్ విద్యార్థుల అపూర్వ కలయిక




నేడు రేపు కర్నూల్ మెడికల్ కాలేజీ అల్యూమిని అసోసియేషన్ ఆధ్వర్యంలో సీ.ఎం.ఇ మరియు అన్యువల్ మీట్.... కర్నూల్ మెడికల్ కాలేజీలో చదివిన పూర్వ విద్యార్థుల సంఘం కర్నూల్ మెడికల్ కాలేజీ అల్యూమిని ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15,16 తేదీలలో మెడికల్ కాలేజీ లోని ఆడిటోరియం యందు సి. యం.ఇ మరియు అన్యువల్ మీట్ ఏర్పాటు చేస్తున్నట్లు అల్యూమిని ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ బి కుమార్ స్వామి రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మొదటి రోజు పూర్వ వైద్య విద్యార్థులు సీనియర్ పార్లమెంటేరియన్ డాక్టర్ ఎం.వీ. మైసూరారెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ బి.ఎల్ రవీంద్రారెడ్డి, రిటైర్డ్ డిజిపి డాక్టర్ .టి. నాయక్ తదితరులు హాజరవుతున్నారని, రెండు రోజులు కర్నూల్ మెడికల్ కళాశాలలో చదివి ప్రస్తుతం దేశ విదేశాల్లో ఆయా స్పెషాలిటీల్లో పేరు ప్రఖ్యాతలు గడించిన స్పెషలిస్టులు వస్తున్నారని వారు వారి స్పెషాలిటీల్లో వచ్చిన నూతన వైద్య విధానాలను వైద్యులకు వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ ,ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏపీ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ బి. రమేష్, సి.టి.వి.యస్ సర్జన్ డాక్టర్ శ్రీ ప్రభాకర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శాంతి కళ తదితరులు హాజరవుతున్నారు

# పులివెందుల లో పాగా సాధ్యమేనా

కడప, ఫిబ్రవరి 15, కొడితే ఏనుగు కుంభస్థలాన్నే కొట్టాలన్నట్లుగా..జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల మీదే ఫోకస్ పెట్టిందట టీడీపీ. గతేడాది జూన్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమలో యాక్టివిటీ బాగా పెంచింది సైకిల్ పార్టీ. ఓవైపు టీడీపీ, మరోవైపు జనసేన..జగన్ కంచుకోటను బద్దలు కొట్టాలని ఫిక్స్ అయినట్లే కనిపిస్తోంది. రాయలసీమ నాలుగు జిల్లాలతో పాటు జగన్ సొంత ఇలాఖగా చెప్పుకునే పులివెందులలో టీడీపీ ఆపరేషన్ ఊపందుకుందిరాయలసీమ నాలుగు జిల్లాల పరిస్థితి ఎలా ఉన్నా..పులివెందుల రాజకీయం మాత్రం నెక్ట్ లెవల్లో ఉంటుంది. వార్ వన్ సైడే అన్నట్లుగా..పులివెందుల నియోజకవర్గంలో ఏ ఎన్నిక జరిగినా అప్పుడు కాంగ్రెస్కు..తర్వాత వైసీపీకి అనుకూలంగా ఫలితాలు వస్తున్నాయి. ఇప్పటివరకు టీడీపీ ఏ ఎన్నికల్లో కూడా పులివెందులలో తమ ప్రభావం చూపలేకపోయింది. పులివెందుల మున్సిపాలిటీలో ఇతర పార్టీల అభ్యర్థులు పోటీ చేయడమే అతికష్టమంటే.. గెలుపు అనేది ఊహలకు కూడా అందకపోయేది. అలా జగన్ కుటుంబం పులివెందులలో ఆధిపత్యం చలాయిస్తూ వస్తోంది.కూటమి ప్రభుత్వం వచ్చాక పులివెందులలో తమ సత్తా చాటే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగా ముందుకు పులివెందుల మున్సిపల్ పీఠంపై ఫోకస్ పెట్టారు. గత ఎన్నికల్లో 33 కౌన్సిల్ సీట్లను క్లీన్‌స్వీప్ చేసి వైసీపీనే మున్సిపల్ ఛైర్మన్ పదవిని సొంతం చేసుకుంది. ఇప్పుడు పసుపు దళం రచిస్తున్న ప్లాన్‌తో వైసీపీ కంచుకోటలో లీడర్లు ఫ్యాన్ స్విచ్చాప్ చేసి అధికార పార్టీలోకి జంప్ అవుతున్నారు. ఈ దెబ్బతో వైసీపీ అయోమయంలో పడుతోంది.ఇప్పుడు ఇద్దరే రాబోయే రోజుల్లో ఎందరో..ఈ డైలాగ్ ఇప్పుడు ఫ్యాన్ పార్టీని కలవరపెడుతోందట. ఓ కౌన్సిలర్ రాజీనామా చేయగా..ఇద్దరు వైసీపీ కౌన్సిలర్లను చేర్చుకుంది టీడీపీ. మరో ఎనిమిది మంది వైసీపీ కౌన్సిలర్లు కూడా తమతో టచ్లో ఉన్నారని చెబుతున్నారు తెలుగు తమ్ముళ్లు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ టికెట్లు ఇస్తామని భరోసా ఇచ్చి మరీ కౌన్సిలర్లను చేర్చుకుంటుందట టీడీపీ. ప్రస్తుత పొలిటికల్ డెవలప్మెంట్స్ చూస్తుంటే పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ పీఠంపై టీడీపీ సీరియస్గానే ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తోంది.పులివెందులలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో 32 స్థానాలు టీడీపీ కైవసం చేసుకుంది. ఆ నియోజకవర్గంలో టీడీపీకి ఇది అతి పెద్ద చారిత్రాత్మక విజయం. టీడీపీ ఒకటి రెండు సీట్లు గెలిస్తే మహా గొప్ప అన్నట్లుగా ఉండేది. కానీ ఇప్పుడు వార్ వన్ సైడ్ అన్నట్లుగా నీటి సంఘాల ఎన్నికల్లో సత్తా చాటిందిఆ ఫలితాల తర్వాత మంచి ఉపుమీదున్న టీడీపీ.. పులివెందుల మున్సిపాలిటీ పీఠం కోసం ఆపరేషన్ స్పీడప్ చేసింది. దాంతో కంచుకోటను కాపాడుకోవడానికి జగన్ ఏం చేయబోతున్నారన్నది ఇప్పుడు ఇంట్రెస్టింగ్గా మారింది. సొంత ఇలాఖలో మున్సిపల్ పీఠం వదులుకుంటే చాలా నియోజకవర్గాలపై ఇదే ప్రభావం పడే అవకాశం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నియోజకవర్గమైన కుప్పం మీద ఫోకస్ చేశారు జగన్. అక్కడ లోకల్ బాడీస్తో పాటు మున్సిపాలిటీల్లో పాగా వేసే ప్రయత్నం చేశారు. భరత్ అనే వైసీపీ నేతను ఎమ్మెల్సీ చేసి ఏకంగా చంద్రబాబును ఓడించేందుకు మాస్టర్ స్కెచ్ వేసి ఫెయిల్ అయింది ఫ్యాన్ పార్టీ అధిష్టానం. అయితే అప్పుడు జగన్ ఫాలో అయిన ప్లాన్నే ఇప్పుడు టీడీపీ ఇంప్లిమెంట్ చేస్తుందన్న టాక్ వినిపిస్తోంది. జగన్ కుప్పం మీద కాన్సంట్రేట్ చేస్తే..టీడీపీ పులివెందుల నియోజకవర్గంలో గేమ్ స్టార్ట్ చేసిందంటున్నారు.వచ్చే ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ నుంచి బలమైన అభ్యర్థిని పెట్టి..జగన్కు టఫ్ ఫైట్ ఇవ్వాలనుకుంటోందట టీడీపీ. గెలుపోటములు పక్కన పెడితే వార్ వన్ సైడ్ అన్నట్లుగా ఉండొద్దని వ్యూహాలు రచిస్తోందట. అందుకే బలమైన వైసీపీ నేతలను టీడీపీలో చేర్చుకోవడానికి లోకల్ లీడర్లతో ఆపరేషన్ చేయిస్తోంది. స్థానిక పరిస్థితులపై టీడీపీ అధిష్టానం ఎప్పటికప్పుడు ఆరా తీస్తోందట. అందులో భాగంగానే జగన్కు సన్నిహితులుగా, వైసీపీ బలమైన నేతలుగా ఉన్నవారిని లైన్లో పెట్టి..వరుసగా కండువాలు కప్పే ప్లాన్ చేస్తోందట టీడీపీ.టీడీపీ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు పులివెందులలో రాజకీయంగా ఎలాంటి పైచేయి సాధించలేకపోయింది. ఆ లోటును ఈ టర్మ్ తీర్చుకోవాలని భావిస్తోందట సైకిల్ పార్టీ. జగన్ ఆధిపత్యాన్ని దెబ్బకొట్టి..పులివెందులలో టీడీపీ జెండా రెపరెపలాడించాలని ఫిక్స్ అయిందట. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రాయలసీమలోని 52 సీట్లలో కేవలం ఏడు సీట్లు మాత్రమే గెలుచుకుంది వైసీపీ.వైఎస్సార్ ఫ్యామిలీకి కంచుకోటగా ఉన్న ఉమ్మడి కడప జిల్లాలో 10 సీట్లకు గాను కూటమికి 7 సీట్లు వస్తే వైసీపీ స్థానాలతోనే సరిపెట్టుకుంది. అప్పటి నుంచి రాయలసీమ నాలుగు జిల్లాలపై స్పెషల్ కాన్సంట్రేషన్ పెట్టింది కూటమి సర్కార్. ప్రత్యేక కడప జిల్లాలో జగన్ ఆధిపత్యానికి బ్రేకులు వేసేలా..ఇప్పుడు ఏకంగా పులివెందుల నుంచే యాక్షన్ స్టార్ట్ చేసింది. టీడీపీ వ్యూహాలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి మరి.

## వేసవి కాలంలో జిల్లాలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చూడండి : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




కర్నూలు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర): వేసవి కాలంలో జిల్లాలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గాజులదిన్నె ప్రాజెక్ట్ డిఈఈ విజయ్ కుమార్ ను ఆదేశించారు. శనివారం గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్ట్ ను కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా ప్రస్తుతం గాజుల దిన్నె ప్రాజెక్ట్ లో ఎన్ని టీఎంసీ ల నీరు అందుబాటులో ఉందని, ప్రాజెక్ట్ కింద ఎన్ని ఎకరాల ఆయకట్టు ఉంది అని కలెక్టర్ గాజులదిన్నె ప్రాజెక్ట్ డిఈఈ ని అడిగి తెలుసుకున్నారు.. వేసవి కాలంలో జిల్లాలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని కలెక్టర్ ప్రాజెక్ట్ డిఈఈ ని ఆదేశించారు.. హెచ్ఎన్ఎస్ఎస్ నుండి ప్రాజెక్టుకు నీటి విడుదల గురించి కలెక్టర్ ఆరా తీశారు..నీరు ఏమైనా తగ్గుతోందా అని నిత్యం మానిటర్ చేస్తూ ఉండాలని, ఒకవేళ నీటి డిశ్చార్జ్ ఏమైనా తగ్గితే వెంటనే తెలియచేయాలని కలెక్టర్ గాజులదిన్నె ప్రాజెక్ట్ డిఈఈ ని ఆదేశించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, గాజులదిన్నె ప్రాజెక్ట్ డిఈఈ విజయ్ కుమార్, గోనెగండ్ల తహసిల్దార్ కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర :జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర): స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివాస్ కార్యక్రమములో భాగంగా శనివారం ఉదయం నుండి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలు, ఆఫీసులను పోలీసు అధికారులు, సిబ్బంది శుభ్రపరుస్తున్నారు .ప్రతి ఒక్కరూ విధిగా తమ గృహాలను ఏ విధంగా అయితే శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా మన కార్యాలయ పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని, సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పోలీసు అధికారులకు , పోలీసు సిబ్బందికి తెలియజేశారు.



## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సూపరింటెండెంట్ గారి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ దివస్ కార్యక్రమం




కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సూపరింటెండెంట్ గారి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణ దివస్ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఆసుపత్రి ఆవరణలో ఉన్న క్యాజువాలిటీ, ఏఎంసి, మరియు పీజీ క్వార్టర్స్ లో ఖాళీ స్థలంలో చెత్తను చీపురి పట్టి తో చెత్త ను ఊడ్చి శుభ్రపరిచినట్లు తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె. వెంకటేశ్వర్లు, గారు మాట్లాడుతూ స్వచ్ఛ ఆస్పత్రి కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించినట్లు తెలిపారు.?ఆసుపత్రి పలు విభాగాలలో శుభ్రంగా ఉన్నప్పుడే వ్యక్తుల ఆరోగ్యం కూడా బాగుంటుందని అన్నారు.?కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్క వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎంఓ, డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివ బాల నగాంజన్, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి, మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి





కల్లూరు, ఫిబ్రవరి 15(శ్రీచక్ర): బాధ్యతాయుతమైన ప్రతి పౌరుడు పరిసరాల పరిశుభ్రతను తన బాధ్యతగా భావించాలని పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి అన్నారు. శనివారం నగర పాలక సంస్థ అధ్వర్యంలో 20వ వార్డు మాధవి నగర్‌లోని నారాయణ ఈ-టెక్నో స్కూల్, 41వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు తడి, పొడి చెత్తా కుండీల వాడకం, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా జెడ్పీ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సంకల్పానికి ప్రజలందరూ స్వచ్ఛందంగా సహకరించాలని, వ్యక్తిగత పరిశుభ్రత ఎంత ముఖ్యమో, పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమన్నారు. పరిసరాల పరిశుభ్రతలో నగర ప్రజలు భాగస్వాములు కావాలని, బహిరంగంగా చెత్తవేసే అలవాటును మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నగరపాలక ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుధ్య తనిఖీదారులు హుస్సేన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బి.సి., ఎస్. సి, ఆనంద నిలయం హాస్టల్స్, కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్ , కర్నూలును సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి జి. కబర్ధి, కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి





కర్నూలు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా జడ్జి జి. కబర్ధి,కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి రాష్ట్ర న్యాయ సేవల అధికారం ఆదేశాల మేరకు శనివారం కర్నూలు కలెక్టర్ ఆఫీస్ లోని ప్రభుత్వ బి.సి., ఎస్. సి, ఆనంద నిలయం హాస్టల్స్ ను సందర్శించి ఆ హాస్ట ల్స్ లోని సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొన్నారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు. ఏవైనా లోపాలు ఉంటే వాటి మీద అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొనివేళతాము అని తేలేయజేశారు. అనంతరం విధ్యార్థులకు ఉచిత న్యాయ సహాయం కోరువారు లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నంబర్-15100 ఉపయోగించుకోవలసిందిగా కోరారు.అనంతరం హాస్టల్ లో గల పిల్లలైన విష్ణు ప్రియా, లలిత, శిరీష పుట్టిన రోజు వేడుకలను జిల్లా జడ్జి స్వయముగా కేకులు తెప్పించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడవ పట్టణ పోలీవ్ సి. ఐ. పి. శేషయ్య ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులని చూడకుండా ప్రోటోకాల్ పాటించడం లేదని కలెక్టర్కు ఫిర్యాదు,



ఎమ్మిగనూరు,ఫిబ్రవరి,15 (శ్రీ చక్ర):- గోనెగండ్ల మండలంలో ప్రభుత్వ అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదని అధికారులపై చర్యలు తీసుకోవాలని వైయస్ఆర్ సిపి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు టీ. మురళి నాయుడు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆదేశాల మేరకు గోనెగండ్ల మండలంలో ప్రభుత్వ అధికారులు ప్రోటోకాల్‌ను గౌరవించకుండా వ్యవహరిస్తుండడం పట్ల వైయస్ఆర్ సిపి ఎమ్మిగనూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు టీ. మురళి నాయుడు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కర్నూలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, ఇకపై అధికారుల విధి నిర్వహణలో ఎటువంటి పక్షపాతాలు లేకుండా, పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈరోజు గోనెగండ్ల గ్రామంలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ భారత్" కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ ని కలిసి ఆయన ఈ సమస్యను వివరించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎన్నికైన ప్రజా ప్రతినిధులను పక్కన పెట్టి, అధికార పార్టీకి చెందిన వ్యక్తులను మాత్రమే ఆహ్వానించడం సరైన చర్య కాదని ఆయన స్పష్టం చేశారు.ప్రజా ప్రతినిధులను కాదని... రాజకీయపరమైన ఆహ్వానాలు గత కొంతకాలంగా మండలంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, ప్రజలచే ఎన్నికైన ప్రజా ప్రతినిధులను పూర్తిగా విస్మరిస్తూ, అధికార పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకే ప్రాధాన్యత ఇస్తున్నారని మురళి నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల కోసం, ప్రజాప్రతినిధుల సమక్షంలో జరగాలి కానీ, కొందరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం వేదికలుగా మారకూడదు అని ఆయన హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ ఇటువంటి సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమస్యను అధికారి స్థాయిలో త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఇకముందు జరిగే అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికార ప్రోటోకాల్‌ను తప్పనిసరిగా పాటించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని టీ. మురళి నాయుడు కోరారు. .ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రభుత్వ అధికారులు తటస్థంగా వ్యవహరించాలి.

# రోడ్డు భద్రత మాసోత్సవాలు, ఆర్టీసీ 2 డిపోలో రవాణా శాఖ, ప్రజా రవాణా సంస్థ సంయుక్తంగా ముగింపు వేడుకలు

కర్నూలు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర): కర్నూల్ నగరంలోని ఏపీఎస్ఆర్టీసీ 2 డిపోలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపులో భాగంగా జిల్లా రవాణా శాఖ, ప్రజా రవాణా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏపీఎస్ఆర్టీసీ 2 డిపో మేనేజర్, జిల్లా ప్రజా రవాణా అధికారి సుధారాణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి, రీజినల్ ట్రాన్స్పోర్ట్ అధికారి ఎల్ భరత్ చావన్, ఆర్టీసీ 1 డిపో మేనేజర్ సర్దార్ హుస్సేన్, ఆర్ ఎం ఆఫీస్ ఎం శ్రీనివాస్, కర్నూలు ట్రాఫిక్ సిఐ ఎస్ మన్సూరుద్దీన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కే రవీంద్ర కుమార్, నాగరాజా నాయక్ లు హాజరయ్యారు. డిటిసి ఎస్ శాంత కుమారి మరియు ఆర్టీవో ఎల్ భరత్ చావన్ లు మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు కొనసాగిన రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు సూచనలు తెలియజేశారు. ఆర్టీసీ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి వాహనాలను నడిపి గమ్యం చేరాలని ఆమె డ్రైవర్లను కోరారు. అనంతరం కర్నూల్ ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్ మాట్లాడుతూ, డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించి వాహనాలను నడపాలన్నారు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం రాష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని ఆయన తెలిపారు. ముఖ్యంగా డ్రైవర్లు సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం ఎంతో ప్రమాదకరమనీ అన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు సంఘటన స్థలంలో ఉన్న ఎవరైనా సరే సహాయకుడు బాధ్యతగా అంబులెన్స్ పిలిపించి హాస్పిటల్కు తరలించాలన్నారు. రహదారి పైన ప్రమాదం జరిగినప్పుడు ప్రమాద బాధితులను రక్షించడంలో మొదటి 60 నిమిషాలు ప్రమాద తీవ్రతను






తగ్గించడానికి మరియు మరణాలు తగ్గించడానికి చాలా కీలకమైనవి, ప్రాణాంతక రహదారి ప్రమాదాలలో క్షతగాత్రులను గోల్డెన్ అవర్ సమయంలో ఆస్పత్రి లేదా ట్రామ కేర్ సెంటర్ లకు తరలించి, తగిన చికిత్సను అందించలనారు, ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ మరియు ప్రజా రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఆర్టీసీకి 30 సంవత్సరాలు ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉత్తమ సేవలు అందించిన డ్రైవర్లను మెమొంటోళ్లు ఇచ్చి శాలువాలతో సన్మానించారు. రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు మరియు ప్రశ్న పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన క్రీడో స్కూల్ విద్యార్థులను, మరియు క్రీడో స్కూల్ డైరెక్టర్ కార్తీక్ కుమార్ ను, మెమెంటోలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మదర్ తెరిసా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు దౌమని, మాజీ గ్రంధాలయం చైర్మన్ గంగాధర్ రెడ్డి లను మెమొంటోళ్లు ఇచ్చి శాలువాలతో సన్మానించారు. కర్నూల్ ట్రాఫిక్ సిఐ మాంసూరుద్దిన్ ను శాలువాతో సత్కరించి మెమొంటోని అందించారు. ఆర్టీసీ 1,2, డిపో ల మేనేజర్లు సర్దార్ హుస్సేన్, సుధారాణిలను, డిటిసి, ఆర్టీవో మరియు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టలు శాలువాతో సత్కరించారు. డిటిసి మరియు ఆర్టీవోలను, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల ట్రాఫిక్ సిఐను శాలువాలతో సత్కరించారు. డిటిసి మరియు ఆర్టీవోను మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లను శాలువాలతో సత్కరించారు. డిటిసి మరియు ఆర్టీవోలను ఆర్టీసీ 1,2 డిపోల మేనేజర్లు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత వైద్య అధికారి డాక్టర్ ఎస్ఎండి జేశన్ అహమ్మద్, ఏపీఎస్ఆర్టీసీ 1,2, డిపోల సిబ్బంది, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కే రవీంద్ర కుమార్, ఎంవి సుధాకర్ రెడ్డి, నాగరాజ నాయక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బాబు కిషోర్, గణేష్ బాబు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుళ్లు విజయ భాస్కర్, చలపతి, హోంగార్డులు, ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ మెయిల్ చేస్తూ పోలీసులపై తిరగబడిన ఇద్దరు ముద్దాయిలు అరెస్టు

**ఆదోనిలో రూ. 50 లక్షలు ఇవ్వాలని బ్లాక్ మెయిల్ చేసిన ఇద్దరు వ్యక్తులు నోటీసులు ఇవ్వడానికి వెళ్ళిన పోలీసులపై దాడి చేసిన నిందితులు**



కర్నూలు, ఫిబ్రవరి 15 (శ్రీచక్ర): జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఆదోని డిఎస్పీ హేమలత సూచనల మేరకు ఆదోని వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ రామ్ 11వ తేదీన ఆదోని టౌన్ లోని మధు ఆసుపత్రి యజమాని అయిన గుర్రెడ్డి ఫిర్యాదు మేరకు,ఆదోని 1 టౌన్ పోలీసు స్టేషన్ లో రఘునాద్, అడివేష్ అను ముద్దాయిలపై కేసు నమోదు చేయడమైనది. అరెస్టు అయిన ముద్దాయి ల వివరాలు కమ్మి ఏనుగుల రఘునాథ్, వయస్సు: 34 సంవత్సరాలు, ఇంటి నెంబర్ -86, ఓసికాలనీ, 104- బసాపురం గ్రామము, ఆదోని మండలము, కమ్మి అడివేష్ ఏ ఏనుగుల అడివేష్, వయస్సు: 35 సంవత్సరాలు, ఇంటి నం .1-1, ఓసీ కాలనీ, 104- బసాపురం గ్రామము, ఆదోని మండలము. సదరు కేసులో ముద్దాయిలు మధు ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్య సేవలు (ఆరోగ్యశ్రీ) పేరున చాలా అవకతవకలు జరుగున్నాయి అని కలెక్టర్ మరియు సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు చేసి ఉన్నారు. సదరు పిర్యాదులను వెనుకకి తీసుకోవడానికి ఫిర్యాదు దారుడు అయిన గుర్రెడ్డిని ముద్దాయిలు రూ.50 లక్షల రూపాయలు డిమాండ్ చేసి ఉన్నారు. ఫిర్యాదు దారుడి అభ్యర్థన మేరకు రూ .39లక్షలకు ఒప్పుకుని, రూ .5లక్షలు అడ్వాన్స్ గా ఇచ్చే విదంగా డీల్ కుదుర్చుకోవడం అయినది. అంతేకాకుండా బలవంతంగా 10 వేల రూపాయలు ఫోన్ పే కూడా చేయించుకున్నారు. సదరు కేసులో ముద్దాయిలకు నోటీసులు ఇవ్వడానికి 12వ తేదీన సాయంత్రము బాల భాస్కర్, ముని చంద్ర కానిస్టేబుళ్లు వెళ్ళగా వారిపై తిరగబడి దాడికి పాల్పడి గాయపరచి పారిపోవడము జరిగినది. సదరు సంఘటనపై కానిస్టేబుళ్ల ఫిర్యాదు మేరకు ఆదోని 1 టౌన్పీఎస్ కేసు నమోదు చేయడమైనది. శనివారం రాబడిన సమాచారము మేరకు ఆదోని డిఎస్పీ హేమలత పర్యవేక్షణలో ఆదోని వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్, ఎస్ ఐ రామ స్వామి మరియు సిబ్బంది ఆదోని టౌన్ లోని కొత్త బ్రిడ్జి వద్ద సదరు ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండుకు పంపడము జరిగినది. సదరు ముద్దాయిలు గతంలో కూడా చాలమందిపై ఆర్ బి ఐ , పి జి ఆర్ ఎస్ పిటిషన్లు మరియు స్పందన పిటిషన్లు వేసి సదరు పిటిషన్లు వెనుకకు తీసుకోవడానికి డబ్బులు డిమాండ్ చేసి బ్లాక్ మెయిల్ చేస్తూ,వారిని మానసిక క్షోభకు గురి చేస్తూ సొమ్ము చేసుకున్నారని సమాచారము ఉన్నది. వీరు ఆర్టీఐ ఆక్ట్ ను ఆధారంగా చేసుకుని సంబందం లేని వ్యక్తిగత విషయాలను కూడా తెలుసుకోవడానికి ప్రయత్నము చేయడము జరిగినది. ప్రస్తుత పంచాయతీ రాజ్ డిపార్టుమెంట్ కు చెందిన డీఈని కూడా డబ్బులు డిమాండ్ చేసి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని సమాచారం ఉన్నది.గతంలో వీరిపై ఎస్వీ పీఎస్ లో కూడా కేసు నమోదు కాబడినది.

## తానంకి నానాజి ని కలిసిన కోట సీనియర్ టిడిపి నాయకులు



కోట ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) : శ్రీ పెంచులకోన లక్ష్మీనరసింహ స్వామిదేవస్థానంమాజీచైర్మన్తానంకి.నానాజి జన్మదిన సందర్భంగా శనివారం చిల్లకూరు లోని ఆయన నివాసంలో కోట మండల టీడీపీ నాయకులు తిరుపతి పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్, సీనియర్ టిడిపి నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి,వెంకన్న పాలెం పంచాయతీ సర్పంచ్ కోకర్ల మధు యాదవ్, కోట ఎంపీటీసీ దారా.సురేష్,కోట మండల పార్టీ ఉపాధ్యక్షులు మర్రి.అనిల్,తల్లం. శ్రీనివాసులు,నందం.మోహన్, నాయబ్,నౌషాద్, తదితర మండల నాయకులు కలిసి శాలువాల తో సత్కరించి గజమాల వేసి భారీ కేకు తో ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు.

## స్వర్ణ ఆంధ్రబి స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలను నెరవేర్చాలి డిఎల్ పి ఓ వెంకటరమణ,ఎంపీడీవో వేణు వెల్లడి





కోట ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) : కోట మండలంలోని పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాలను నెరవేర్చాలని డిఎల్పిఓ పి వెంకటరమణ, స్థానిక ఎంపిడిఓ ఏకొల్లు.వేణు తెలిపారు.ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని అల్లంపాడు,కొక్కుపాడు, చెందోడు పంచాయతీల్లో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు.ఈ నేపథ్యంలో పంచాయతీ పాలకవర్గం,కార్యదర్శులు,సిబ్బందికి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర గూర్చి పలు విషయాలను సూచించారు.ఈ సందర్భంగా ఉన్న చెత్త నుండి సంపద సేకరణ కార్యక్రమంలో భాగంగా వర్మి కంపోస్టులను పరిశీలించి,డి ఎల్ పి ఓ వెంకటరమణ,ఎంపీడీవో వై.వేణు, గ్రామపంచాయతీ సర్పంచ్ లు,పంచాయతీ కార్యదర్శులు చేతుల మీదుగా వర్మిని తొట్టిలోకి వదిలిపెట్టడం జరిగింది.అనంతరం స్థానిక విలేకరులతో డి.ఎల్.పి.ఓ వెంకటరమణ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని 183 గ్రామపంచాయతీలో 162 వర్మి కంపోస్ట్ యూనిట్లు ఉన్నాయని తెలిపారు.యూనిట్లు నిర్వహణకు 15వ ఆర్థిక సంఘం నిధులు ఉపయోగించుకోవచ్చు అన్నారు. కేంద్రాల్లో వర్మి కంపోస్ట్ కు బాగా డిమాండ్ ఉన్నట్లు తెలిపారు.గ్రామపంచాయతీ ప్రణాళికలో ముందస్తుగా గుర్తించిన విధంగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ వెంకటరమణ,ఎంపీడీవో ఏకొల్లు.వేణు,పంచాయతీ కార్యదర్శులు రాజశేఖర్,కిరణ్,సుమలత,రియాజుద్దీన్, ఎం ఆర్ సి సృజన ప్రియ,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపట్నంలో సిబిఐసి భూములను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్




కోట ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) : కొత్తపట్నం పంచాయతీలో సిబిఐసి భూములను స్థానిక రెవెన్యూ అధికారులు సర్వే చేస్తున్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఆయా భూములను శనివారం గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అక్కడ ఉన్న సి బిఐసి భూముల వివరాలను రెవిన్యూ అధికారులు, స్థానిక రైతులతో పలు విషయాలను చర్చించారు.కొత్తపట్నం పంచాయతీలో 824 సర్వేనెంబర్ లో ఉన్న భూముల విషయంపై వాటి యొక్క స్థితిగతులు ఎలా ఉన్నాయి అనే కోణంలో రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కోట తాహాసిల్దార్ కటారి.జేజే రావు,ఆర్ ఐ మధులత,వీఆర్వోలు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు,మండల సర్వేయర్ గోపిరెడ్డి, స్థానిక రైతులు ఉన్నారు.

## పాడి రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావడం కూటమి ప్రభుత్వ లక్ష్యం మాట్లాడుతున్న తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్



కోట ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) : పాడి రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావడం కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యమని తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ అన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు నారా.చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టినటువంటి గోకుల మిత్ర పథకం ద్వారా డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు కోట లో షేక్.అలీ అహ్మద్ కు గోకుల మిత్ర పథకం కింద షెడ్ మంజూరు చేయడం జరిగింది. ఈ మేరకు తిరుపతి పార్లమెంట నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్. జలీల్ అహ్మద్,కోట జామియా మసీద్ ఇమామ్ మౌలానా హిదాయతుల్లా గార్ల చేతుల మీదగా శంకుస్థాపన చేయడం జరిగింది.అనంతరం తెలుగుదేశంపార్టీ ప్రభుత్వ ఖర్చు తో పూర్తిగా ఉచితంగా గోకులమిత్ర పథకం ద్వారా పాడి రైతులు మరింత లబ్ధి పొందాలని గతంలో విస్మరించిన ఈ పథకాన్ని పునరుద్ధరించి, రైతులకు చేయూతనిచ్చిన సీఎం చంద్రబాబు కు గూడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పాశం.సునీల్ కుమార్ కు,పాడి రైతులు ధన్యవాదాలు తెలిపారు.

## సంవత్సరాలు గడుస్తున్న సమస్య మాత్రం పరిష్కరించలేని రెవెన్యూ అధికారులు. సమస్యను పరిష్కరించామని ఎండాస్ సిమెంట్ చేస్తున్న డివిజనల్ అధికారి.

సంగం ఫిబ్రవరి 15. (శ్రీ చక్ర.)మండలంలోని జెండా దిబ్బ గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 12/3/1. పట్టా భూమిలో ఆక్రమణ జరిగి ఉండి వాటిని తొలగించాలని రెవెన్యూ అధికారులు చుట్టూ సంవత్సరాల గడుస్తున్న తిరిగి తిరిగి అలసిపోతున్న రైతాంగం ఈ పనిని పరిష్కరించకుండా అని స్థానిక డివిజనల్ అధికారి ఆర్ డి ఓ. మాత్రం తాము సమస్యను పరిష్కరించామని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు బాధితులైన సుధీర్ మరికొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సుధీర్ బాబు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తాను నాలుగు ఫ్లాట్లు ప్రైవేటు పొలంని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఉన్నామని ఆయన తెలిపారు. ఈ భూమిని వృద్ధులకు ఆశ్రమం ఏర్పాటు చేసి కొంత మంది పేదలకు సహాయం చేసేందుకు ఈ పొలం కొనుగోలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారులు ఈ పొలంలో ఉన్న ఆక్రమణదారులను తొలగించకుండానే తొలగించామని ప్రభుత్వానికి నివేదికలు పంపడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. రెవిన్యూ అధికారులు ఆలస్యం చేసే కుంది స్థానిక గ్రామానికి చెందిన వారు ఇతర మండలాలకు చెందిన వారు ఆక్రమణలు చేసి సొంత నివాసాలు ఏర్పాటు చేసుకుంటే లక్షలాది రూపాయలకు కొనుగోలు చేసిన పొలం వారికి ఉచితంగా ఇచ్చే విధంగా ఉన్న తప్ప న్యాయం జరిగే విధంగా కనపంచటం లేదని బాధ్యతలు ఆవేదన వ్యక్త చేశారు. స్థానిక అధికార పార్టీ నాయకులు



ఎన్నోసార్లు రెవెన్యూ అధికారులకు చెప్పిన ప్రయోజనం లేక పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము అడిగేది రెవెన్యూ అధికారులను న్యాయం వైపు పనిచేయండి అని మాత్రమే ప్రశ్నిస్తున్నామని వార్తలు తెలిపారు. ఇక్కడ అధికారులు ఆలస్యం చేయడం వలన ఆక్రమణదారులు రెచ్చిపోయి సిమెంట్ రోడ్లు కరెంటు పనులు పైపులై నిర్మాణాలు చేయించుకుండేందుకు హస్త ప్రయత్నాలు చేస్తున్నారని బాధితులు తెలిపారు. కేవలం ఒక లాయర్ ని అడ్డపెట్టుకొని స్థానికంగా ఉండేటువంటి ఇద్దరు వ్యక్తులు స్థానికుల సహకారం లేదని ఇతర గ్రామాల నుండి తీసుకువచ్చి ప్లాట్లు లెక్కన అమ్ముకుంటున్నారని బాధితుడు సుదీర్ బాబు తెలిపారు లాయర్ క్యాడర్ లో ఉన్న వ్యక్తులు మంచి చెడు ఆలోచన లేకుండా ఆక్రమణదారులకు వత్తాసు పలుకుతూ రెవెన్యూ అధికారులను బెదిరిస్తున్న చివరికి మిగిలేది వాళ్ళకి చేతికి చెప్పానని సుధీర్ బాబు హెచ్చరించారు. ఏది ఏమైనా సమస్య కోసం పోరాటం సాగించే మేము పరిష్కరించే అంతవరకు కొనసాగుతూనే పోరాటాలు చేస్తానే ఉంటాము తప్ప వెనక్కి తగ్గేది లేదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.సంఘం తాసిల్దార్ వివరణ. మండలంలోని జెండా దిబ్బ గ్రామపంచాయతీ పరిధిలో కొన్ని సంవత్సరాలుగా సమస్య కొట్టుమిట్టాడుతున్నది వాస్తవమేనేని సంఘం తాసిల్దార్ తెలిపారు.ప్రభుత్వ స్థలము. పట్టా స్థలం . సంబంధించి ఈ విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయని ఆయన తెలిపారు. వచ్చే వారంలో ఈ సమస్య పరిష్కరించేందుకు తన వంతు తాను కృషి చేస్తానని తాసిల్దార్ తెలిపారు. గతంలో మండల సర్వేలు జిల్లా సర్వేర్లు కొలిసి రాళ్లు ఏసన్నప్పటికీ ఇద్దరు వ్యక్తులు కేవలం వాళ్ల స్వలాభం కోసం ఆడుతున్న డ్రామాలు రెవెన్యూ అధికారులు బలవుతున్నది వాస్తవమేనని ఆయన తెలిపారు. అయితే ఈ దఫా మాత్రం కచ్చితంగా పరిష్కారం చేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశానని తాసిల్దార్ వెల్లడించారు. ఇక వాయిదాలనే ఉండకుండా ప్రభుత్వ స్థలము ప్రైవేటు స్థలాన్ని విడగొట్టి ఎవరికి చేయాల్సిన పనులు వాళ్ళు చేసుకునే విధంగా కొనసాగిస్తామని నిజమైనటువంటి పేదల ఉంటే వారికి వేరే చోట స్థలం ఏర్పాటు కూడా చేయటం జరిగిందని ఆయన తెలిపారు. కనుక పరిష్కారం ఈ తప్ప ఖచ్చితంగా అవుతుందని సంఘం తాసిల్దార్ తెలియపరిచారు.

## వైకల్యంతో ఉన్న పిల్లలను సకాలంలో గుర్తించాలి



కోట ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) : పలు రకాల వైకల్యంతో కూడిన పిల్లలను సమయస్ఫూర్తిగా పరిశీలించి అలాంటి వారిని గుర్తించాలని అంగనవాడి ఐసిడిఎస్ సిడిపిఓ మునికుమారి తెలిపారు.ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని చిట్టేడు జడ్పీ హైస్కూల్ నందు మొదటి పేజ్ లో భాగంగా మూడో రోజు శిక్షణ కార్యక్రమాలు ముగిశాయన్నారు. అంగవైకల్యంతో ఉన్న వారు యొక్క ప్రత్యేక అవసరాలను అంగన్వాడీ కార్యకర్తలు సకాలంలో గుర్తించి వారి అభిరుచిని బట్టి విద్యాభ్యాసాన్ని కొనసాగించాలన్నారు.వైకల్యంతో కూడిన పిల్లల విషయంలో అంగన్వాడి కార్యకర్తలు అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు, సలహాలను అందజేశారు. అనంతరం అంగన్వాడి సూపర్వైజర్ కవిత వికలాంగుల యొక్క విధి,విధానాలును గూర్చి అంగన్వాడీ కార్యకర్తలకు వివరించారు.అంతేకాకుండా అలాంటి పిల్లలతో ఏ విధంగా మెలగాలో వాటి యొక్క నైపుణ్యతను కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిడిపిఓ ముని కుమారి,సూపర్వైజర్ కవిత అంగన్వాడి కార్యకర్తలు రాజేశ్వరి,రూప, కోమది,తదితర అంగనవాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్చి 8వ తేదీన జరగనున్న మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి







తణుకు/ భీమవరం ఫిబ్రవరి 15( శ్రీచక్ర)రాష్ట్రమొత్తం మీద 2025 మార్చి 8వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ లో యెక్కువ కేసులు రాజీ చేయుట గురించి తణుకు కోర్టు పరిధిలో పనిచేయు పోలీసు, ఎక్సైజ్అధికారులతో చైర్మన్, నాలుగవ అదనపు జిల్లా జడ్జి డి సత్యవతి మీటింగుఏర్పాటు చేసి రాజీ పడు క్రిమినల్ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, కుటుంబ తగాదా కేసులు,ప్రామిసరినోటు కేసులు, సివిల్ కేసులు, రాజీ చేసుకోవాలని, చిన్న చిన్న కేసులు రాజీ చేసుకొనుట వల్ల విలువైన సమయాన్ని, డబ్బునుఆదాచేసుకోవాలనికోరారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జి కె కృష్ణ సత్య లత, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి పీవీఎన్ రంజిత్ కుమార్, స్పెషల్ కోర్టుజడ్జి పి ఎస్ పి చిరంజీవి రావు, బెంచ్ కోర్టు మెజిస్ట్రేట్ తాడి ఆంజనేయులు, తణుకు టౌన్ సబ్ ఇన్స్పెక్టర్, తణుకు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్, పెరవలి, ఇరగవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నిడదవోలు, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రణాళిక బద్ధంగా పాఠాలను బోధించాలి



కోట ఫిబ్రవరి 15 (శ్రీచక్ర) : పాఠశాలలోని విద్యార్థులకు ప్రణాళిక బద్దంగా పాఠాలను బోధించాలని మండల విద్యాశాఖ అధికారి దారా.మస్తానయ్య,క్లస్టర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వి. విజయభాస్కర్ లు అన్నారు.ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని జడ్పీ పి గర్ల్స్ హై స్కూల్ నందు క్లస్టర్ కాంప్లెక్స్ పై ప్రధానోపాధ్యాయులకు,ఉపాధ్యాయులకు పలు సూచనలనుతెలియజేశారు.అంతేకాకుండా అజెండా అంశాలను, పరిచయంచేయడం,వివరించడం,టైంటేబుల్, మెటీరియల్,గుర్తించబడిన క్లస్టర్ కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్లను పాల్గొనేవారికి పరిచయం లాంటి విషయాలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ప్రాజెక్టు భీమవరం కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం.

**– మామిడి మొక్కను నాటిన ప్రాజెక్ట్ డైరెక్టర్ బి సుజాత రాణి.**



భీమవరం ఫిబ్రవరి 15( శ్రీచక్ర) ఐసిడిఎస్ ప్రాజెక్టు భీమవరం కార్యాలయంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా శుభ్రం చేయుట జరిగినది. కార్యాలయ సిబ్బంది మినిస్టీరియల్, సూపర్ వైజర్స్, సి డి పి ఓ అందరూ కలిసి కార్యాలయ ఆవరణ శుభ్రం చేయడం జరిగినది. ప్రాజెక్టు డైరెక్టరు " ఉద్యోగులు అందరితోనూ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ చేయించారు సిడిపిఓ టీకేవీ లక్ష్మీకాంతం,, ,బ్యాంకు కోఆర్డినేటర్, సూపర్ వైజర్స్ గీత,, బేబీ సరోజినీ, నోడల్ ఆఫీసర్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పోషణ భ - పడాయ్ భ శిక్షణా తరగతులు.

భీమవరం / చిన్నరంగన్నపాలెం ఫిబ్రవరి 15 శ్రీచక్ర.ఐసిడియస్ ప్రాజెక్టు భీమవరం పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకుపోషణ్ భ - పరాయ్ మూడు రోజుల శిక్షణా తరగతులు శనివారం ముగిసాయి. స్థానిక చిన్నరంగనిపాలెం హైస్కూలులో పై కార్యక్రమాలుఆధార్వేలా, నవచేతన కార్యక్రమాల నిర్వహణ ఎలా చేయాలి.,నూతన విద్యా విధానం ప్రకారం సాక్ష్యం 2.0 కేంద్రాల నిర్వహకా గురించిఈరోజు శిక్షణలలో ముఖ్యంగా దివ్యాంగుల పిల్లల సంరక్షణను గురించి పిల్లల పెరుగుదల, పర్యవేక్షణ మరియు వెయ్యి రోజుల సంరక్షణతల్లిపాల ప్రాముఖ్యం మరియు 5 డొమైన్ల పై మూడు రోజులలోకార్యకర్తలకు అవగాహన కల్పించుట జరిగింది.ఈ . కార్యక్రమనీలో భీమవరం ప్రాజెక్టు సిడిపిద్ టి.కె.వి. లక్ష్మీకాంతం, సూపర్ వైజ,కె. సరవు పాల్గొంటిరి.టి.కె.,ని. లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతకు అండగా వాసంశెట్టి సత్యం

**శివారు ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి**
**అన్నదాతలకు వేసవిలో సాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి**
**ఇరిగేషన్ అధికారులను కోరిన మంత్రి తండ్రి సత్యం**





కాజులూరు, ఫిబ్రవరి 15( శ్రీచక్ర)వేసవిలో సాగు నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న అన్నదాతకు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అండగా నిలిచారు. కాజులూరు మండలంలోని శలపాక గ్రామ శివారు రైతాంగం రబీ పంటకు సాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్నామంటూ రైతులు వాసంశెట్టి సత్యం దృష్టికి తీసుకురాగా, రైతాంగం పక్షాన శనివారం శలపాక గ్రామంలోని శివారు ప్రాంత పంట భూములను స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. కాజులూరు మండలంలో సుమారు 14 వేల 720 ఎకరాలు భూమి సాగులో ఉండగా శలపాక గ్రామ శివారులో ఉన్న 100 ఎకరాలు (40 హెక్టార్లు)ఆయకట్టుకు నీటి ఎద్దడి ఉంది. ప్రస్తుత రబీ సీజన్లో చిరు పొట్ట దశలో ఉన్న పంటకు సక్రమంగా సాగునీరు అందకపోవడంతో రైతులు పక్షాన పంట పొలాలను సందర్శించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి నీటి కొరత లేకుండా చూడాలని కోరారు. కాజులూరు మండలానికి ఆలమూరు లాక్ కోరింగ కెనాల్ ద్వారా సాగునీరు వంతుల వారీగా ఇస్తున్నామని, రైతాంగం నష్టపోకుండా 100 ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఇరిగేషన్ అధికారులు హామీ ఇచ్చారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి కుడా తీసుకెళ్లి ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా కృషి చేస్తానని రైతాంగానికి వాసంశెట్టి సత్యం హామీ ఇచ్చారు. తమ సమస్యను విన్న వెంటనే నేరుగా పంటపొలాలను పరిశీలించి, తమకు మద్దతుగా నిలిచిన వాసంశెట్టి సత్యం గారికి కాజులూరు మండల పరిధిలో ఉన్న రైతాంగం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో వేడుకలా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర.






రామచంద్రాపురం, ఫిబ్రవరి 15(శ్రీచక్ర)రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ఒక వేడుకలా శనివారం కొనసాగింది.కార్యక్రమములో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛఆంధ్ర రోజుగా పరిగణించాలని నిర్ణయించడంతో అందులో భాగంగా శనివారం మోడరన్ విద్యాసంస్థలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కార్యక్రమమును నిర్వహించారు.కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేత జీవి రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని అనుభవించవచ్చని తద్వారా ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ గా మార్చడంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు, అకాడమిక్ కోఆర్డినేటర్ కే.సాయిరాం చౌదరి, యూనిట్ల ప్రోగ్రాం ఆఫీసర్లు జి.మాణిక్యం, ఏ. శ్రీనివాస్ ఎన్. సుధాకర్, బండి మల్లికార్జున్ పాల్గొన్నారు. అలాగే ఏరా ఆస్పత్రి సూపర్నెంట్ ప్రవీణ్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టి పరిసరాలు పరిశుభ్రంగాచేసారు. ఈ [redacted]. అదేవిధంగా [redacted]

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేదల వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల బడ్జెట్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలి : సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరామ్






భీమవరం ఫిబ్రవరి 15( శ్రీచక్ర) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేదల వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల బడ్జెట్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న మోడీ పరివారం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వామపక్ష పార్టీలు హెచ్చరించాయి. ప్రజా వ్యతిరేక కార్పొరేట్ అనుకూల బడ్జెట్ ను నిరసిస్తూ ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు వామపక్ష పార్టీల అధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా శనివారం భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్లో వామపక్ష పార్టీల అధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి ఆందోళనా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరామ్ మాట్లాడుతూ కేంద్రం ప్రదర్శించిన బడ్జెట్ ధరలను పెంచేదిగా, నిరుద్యోగ రైతాంగం ఆత్మహత్యలను పెంచేదిగా ఉందని, సామాన్యులను, కౌలు రైతు, కార్మిక, రైతు కూలీలను మోసం చేసే బడ్జెట్ అని రాష్ట్రపతి తక్షణమే జోక్యం చేసుకుని బడ్జెట్ ను పార్లమెంటుకు తిప్పి పంపాలని డిమాండ్ చేశారు. ఎరువులు, పురుగు మందులు, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించడానికి బడ్జెట్లో చూపలేదని, చేతి వృత్తి దారులను దగా చేశారని ఎస్సీ, ఎస్టీ, బలహీన వర్గాల సంక్షేమం ఊసే లేదని, ప్రజల భద్రత, సామాజిక న్యాయం, మహిళా సంక్షేమం, సాంఘిక సంక్షేమ ప్రస్తావనలేదని, రుణ విమోచన పథకం ప్రసక్తే లేదని బలరాం ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, కార్పొరేట్ ఆస్తులు పెంచే బడ్జెట్ అని నిప్పులు చెరిగారు. ఆదాయం పన్ను పన్నెండు లక్షలకు పెంచామన్న పాలకులు నిరుపేద కూలీలకు ఆసరాగా ఉన్న ఉపాధి హామీ పథకంలో రెండు వందల రోజులు కల్పించలేదని బడ్జెట్ కేటాయింపులు తగ్గించడం దారుణమని విమర్శించారు. ఏటేటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్న మోడీ నిరుద్యోగులకు మోసం చేశాడని ఉద్యోగం, ఉపాధికి నిధులు కేటాయించలేదని కోనాల విమర్శించారు. నాడు పంజాబ్ హర్యానా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నల్ల సాగు చట్టాలను ఉపసంహరిస్తానన్న మోడీ మళ్ళీ మాట తప్పాడని, నల్ల సాగు చట్టాలను నిరసిస్తూ ఢిల్లీ వీధుల్లో అసువులు బాసిన 750 మంది రైతుల ఆత్మబలిదానాన్ని మోడీ అపహాస్యం చేస్తున్నాడని కోనాల విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరల స్థిరీకరణకు చర్యల్లేవని, స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ను బడ్జెట్లో ప్రస్తావించలేదని కోనాల ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో ప్రజాపోరాటాలు చేసి కేంద్రం మెడలు వంచుతామని కోనాల హెచ్చరించారు. ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి లంక కృష్ణమూర్తి మాట్లాడుతూ ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, బడ్జెట్లో రాష్ట్రానికి కేటాయింపులు లేకపోయిన టిడిపి, జనసేన నోరెత్తకపోవడం దారుణమని, నిధులన్నీ బిజెపి పాలిత రాష్ట్రాలకు వెళ్లి పోతున్నాయని విమర్శించారు. పోలవరం, అమరావతి, విశాఖ ఉక్కుకు అంటున్నారు ఇంతన్నారు తీరా అరాకొరా నిధులు కేటాయించడం దారుణమని లంక విమర్శించారు. ప్రజా వ్యతిరేక బడ్జెట్ పై ప్రజల్లోకి వెళ్లాలని కేంద్ర మెడలు వంచాలి లంక పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జె.ఎన్.వి.గోపాలన్ మాట్లాడుతూ ఇది ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని పేదలపై భారాలు మోపే బడ్జెట్ అని దుయ్యబట్టారు. 149 కోట్ల మంది ప్రజానీకాన్ని పక్కనపెట్టి దొడ్డి దారిన కార్పొరేట్ శక్తులకు నిధులు కేటాయిస్తున్న దగా బడ్జెట్ అని విమర్శించారు. ప్రజలపై పన్నుల భారం, కార్పొరేట్లకు పన్నుల్లో రాయితీ ఇదెక్కడి న్యాయం అని గోపాలన్ ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ సామాన్యులను దగా చేసిందని, విభజన హామీలు ఏమయ్యాయని పోలవరం, అమరావతి, విశాఖ ఉక్కుకు అరాకొర నిధులు కేటాయించడం దారుణమని గోపాలన్ విమర్శించారు. రాష్ట్రం చేసే అప్పులకు హామీ ఉంటానని కేంద్రం చేపితే కూటమి నాయకులు చంకలు గుద్దుకుంటున్నారని, వీటి వడ్డీలు చెల్లించాలేక రాష్ట్ర మరో బీహార్ అవుతుందని ప్రజా వ్యతిరేక బడ్జెట్ వామపక్ష పార్టీలు చేసే ఆందోళనలు భాగం పంచుకోవాలి గోపాలన్ విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, బి.వాసుదేవరావు, నాయకులు చెల్లబోయిన వెంకటేశ్వరరావు, ఎంసిపిఐయు జిల్లా నాయకులు జి.రాంబాబు, పట్టణ కార్యదర్శి కె.మహంకాళి, ఫార్వర్డ్ బ్లాక్ డివిజన్ కార్యదర్శి దండు శ్రీనివాస్ రాజు తదితరులు మాట్లాడారు. ఫార్వార్డ్ బ్లాక్ నాయకులు కనుమూరి వెంకటపతిరాజు, దుగ్గిరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోళ్ళ ఫామ్స్ లో అపరిశుభ్రత పెద్ద సమస్యగా ఉంది..

**షెడ్స్ అడుగు బాగాన పౌల్ట్రీ లిట్టర్ అపరిశుభ్రతకు కారణం..**
**వైరస్ సోకిన కోళ్ల నూరు శాతం కిల్లింగ్ చర్యలు పూర్తి...**
**వైరస్ సోకిన షెడ్లను మూడు నెలలు మూసి ఉంచడం జరుగుతుంది..**
**రెడ్ జోన్ లో మినహా మిగతా ప్రాంతాలలో కోడి మాంసం, కోడి గుడ్డులను బాగా ఉడికించి నిరభ్యంతరంగా వినియోగించవచ్చు...**
**రాబోయే రోజుల్లో వైరస్ నివారణకు పూర్తి ముందస్తు చర్యలు చేపడతాం..**
**ఇకనుండి ప్రతి 15 రోజులకు ఒకసారి పశుసంవర్ధక శాఖ అధికారులు 50 వేల గుడ్ల కెపాసిటీ షెడ్లను తనిఖీ చేస్తారు... ..**
**రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్**



తణుకు: ఫిబ్రవరి 15, శ్రీ చక్రకోళ్ళ ఫామ్స్ లో అపరిశుభ్రత పెద్ద సమస్యగా ఉందని, పరిశుభ్రతపై ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ తెలిపారు.శనివారం రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ తొలుత ఉంగుటూరు మండలం బాదంపూడి పౌల్ట్రీ షెడ్లను పరిశీలించి అనంతరం తణుకు మండలం వేల్పూరు శ్రీ కృష్ణానందం పౌల్ట్రీ షెడ్లను రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ టి.దామోదర నాయుడు, జిల్లా కలెక్టర్ నాగరాణి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ మాట్లాడుతూ కోళ్ల ఫామ్స్ లో అపరిశుభ్రత అతిపెద్ద సమస్యగా ఉందన్నారు. ఈ వైరస్ మొట్టమొదటిగా బాదంపూడి పౌల్ట్రీ ఫార్మ్ నుండి సమాచారం అందిందన్నారు. దీనికి కారణం పౌల్ట్రీ లిట్టర్ అన్నారు. పౌల్ట్రీలో కోళ్ల విసర్జన, చిందిన ఫీడ్, ఈకలు మిశ్రమం షేడ్స్ అడుక్కు చేరడంతో కొంగలు వంటి పక్షులు ఆకర్షణకు లోనయి, అవి ఇతర ప్రాంతాలకు వైరస్ వాహకాలుగా ఉంటాయని తెలిపారు. వాటితోపాటు పౌల్ట్రీ లో వర్కర్స్ అటు ఇటు తిరగడం ద్వారా కూడా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. పౌల్ట్రీ లిట్టర్ పై ప్రతి రోజు లైమ్ చల్లించి, నిర్ణీత గడువులోపు శుభ్రం చేయించాల్సి ఉందన్నారు. పరీక్షలలో వైరస్ రుజువైన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరిగిందన్నారు. కొంతమంది పౌల్ట్రీ యజమానులు వైరస్ తగ్గుతుందిలే అని దాచి ఉంచడం కూడా ఇంత పెద్ద ఎత్తున వైరస్ వ్యాప్తి చెందడానికి కారణంగా ఉందన్నారు. వైరస్ సోకిన షేడ్స్ లోని కోళ్లను నూరు



శాతం కల్లింగ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ షేడ్స్ ను మూడు నెలల పాటు మూసి ఉంచడం జరుగుతుందని, తనిఖీలు చేసి సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాతే మళ్లీ పౌల్ట్రీ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో మూడు నెలల వరకు లోపలికి, బయటికి వెళ్లడాన్ని నిషేధించడం జరిగిందన్నారు. రెడ్ జోన్ లో మినహా మిగతా ప్రాంతాల్లో కోడి మాంసం, గుడ్లు బాగా ఉడికించి నిరభ్యంతరంగా వినియోగించవచ్చని స్పష్టం చేశారు. నాలుగు జిల్లాల్లో ఐదు ఫామ్స్ లో కోళ్లు, గ్రుడ్లు కల్లింగ్ చర్యలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ వైరస్ మనుషులకి వ్యాప్తి చెందడం ఉండదన్నారు. ప్రతి సంవత్సరం సర్వసాధారణంగా జనవరి మాసం మధ్యలో వైరస్ కనిపిస్తున్నదని, ఇకనుండి దీనికి ముందస్తు చర్యలకు ఆదేశించినట్లు తెలిపారు. 50వేల గుడ్లు ఉత్పత్తి ఉన్న షెడ్లను పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రతి 15 రోజులకు ఒకసారి తనిఖీ చేయడానికి ఆదేశించినట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం వైరస్ నెమ్మదించిందని, వాతావరణం లో వేడి కూడా పెరగడంతో వైరస్ ఇబ్బంది తొలుగుతుందని తెలిపారు.ఈ సందర్భంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ టి.దామోదర నాయుడు, జిల్లా కలెక్టర్ నాగరాణి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మురళీకృష్ణ, తదితరులు ఉన్నారు. ......

# అల్లూరిసీతారామరాజు భగత్‌సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు




భీమవరం ఫిబ్రవరి 15( శ్రీ చక్ర ) అల్లూరి సీతారామరాజుగ భగత్‌సింగ్ సేవావిజ్ఞాన కేంద్రం ట్రస్ట్, ఆద్వర్యంలో దుర్గాపురంలో నిర్వహించిన మెడికల్ క్యాంపుకు సుమారుగా 50 మంది పేషెంట్లు ఈ క్యాంపును వినియోగించుకున్నట్లు క్యాంపు నిర్వహకులు ఇందుకూరి ప్రసాదరాజుగారు శనివారం తెలిపారు. ఈ క్యాంపు నందు బి.పి, షుగరు, బ్లడు టెస్టులు ఉచితంగా నిర్వహించడంతోపాటుగా డాక్టరు గారు ప్రిస్క్రిప్షన్ మేరకు పేషెంట్లకు ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ఈ క్యాంపులో పాల్గొని సేవలందించిన ఎం.బి.బి.ఎస్ జనరల్ సర్జన్ పి.సత్యనారాయణరాజు కు మెడికల్ టీం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్యాంపుని రెగ్యులర్‌గా నెలలో ఒక రోజు నిర్వహిస్తామని తెలిపారు.



# దాక్షారామంలో మహాశివరాత్రి ఏర్పాట్లపై అధికారులు పర్యవేక్షణ.

రామచంద్రపురం, ఫిబ్రవరి 15(శ్రీచక్ర)రామచంద్రపురం మండలం ద్రాక్షారామంలో వేంచేసియున్న శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో రానున్న మహాశివరాత్రికి దేవస్థానం ఉన్నతాదికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ మేరకు శనివారం దేవస్థాన సహాయ కమిషనర్ ,కార్యనిర్వాహణాధికారిణి అల్లు వెంకట దుర్గా భవాని ఆధ్వర్యంలో ప్రాంతీయ సంయుక్త కమిషనర్ కె. సుబ్బారావు , ఉప కమిషనర్( ఫెస్టివల్ ఆఫీసర్) డి ఎల్ వి రమేష్ బాబు , జిల్లా సహాయ కమిషనర్ సత్యనారాయణ , దేవస్థానం మహా శివరాత్రి ఏర్పాట్లు పై పర్య వేక్షణ చేసి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ వెంకన్న బాబు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

## ఆ జట్టుతోనే టీమిండియాకు ప్రమాదం..!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం టీమిండియా అన్ని విధాల సిద్ధమైంది. ఇంగ్లండ్‌తో ముగిసిన మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసిన టీమిండియా మంచి జోష్‌లో ఉంది. జట్టులో ఆటగాళ్లంతా సూపర్ ఫామ్‌లో ఉన్నారు. ముఖ్యంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టచ్‌లోకి రావడం జట్టుకు కలిసొచ్చే అంశం. ఫిబ్రవరి 19న ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి తెరలేవనుండగా.. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో జరిగే తొలి మ్యాచ్‌తో టీమిండియా తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. గ్రూప్-ఏలో ఉన్న టీమిండియా లీగ్ దశలో బంగ్లాదేశ్‌తో పాటు పాకిస్థాన్, న్యూజిలాడ్‌లతో తలపడనుంది. ఈ మూడు మ్యాచ్‌లు దుబాయ్ వేదికగా జరగనున్నాయి. లీగ్ దశలో టీమిండియా విజయవకాశాలపై ఓ లుక్కేద్దాం.తొలి మ్యాచ్‌లో భారత్.. బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఈ జట్టుపై భారత్ గెలవడం సులువే. కానీ బంగ్లాకు అండర్ డాగ్‌గా పేరుంది. ఏ మాత్రం లైట్ తీసుకున్నా బంగ్లాదేశ్ సంచలన విజయాన్ని నమోదు చేస్తోంది. ఆ జట్టులో సౌమ్యా సర్కార్, తాన్సిమ్ హసన్ సాకిబ్, మెహ్‌ది హసన్ మిరాజ్‌లతో మంచి బ్యాటింగ్ లైనప్ ఉంది. అయితే షకీబ్ అల్ హసన్, లిటన్ దాస్ వంటి అనుభవం కలిగిన ఆటగాళ్లు లేకపోవడం భారత్‌కు కలిసొచ్చే అంశం. దుబాయ్‌లోని నెమ్మదైన పిచ్‌లపై మెహ్‌దీ హసన్, రిషద్ హుస్సేన్‌లు కీలకం కానున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో బంగ్లాతో భారత్ ఒకే ఒక్కసారి తలపడి విజయం సాధించింది.భారత్-పాకిస్థాన్ హైఓల్టేజ్ మ్యాచ్ కోసం యావత్ క్రికెట్ ప్రపంచం ఎదురు చూస్తోంది. భావోద్వేగాలతో కూడిన ఈ మ్యాచ్‌లో ఒత్తిడిని అధిగమించే జట్టునే విజయం వరిస్తోంది. మెగా టోర్నీల్లో పాక్‌పై భారత్‌దే పైచేయి. కానీ ఛాంపియన్స్ ట్రోఫీలో మాత్రం ముఖాముఖి పోరులో పాక్‌దే పైచేయిగా ఉంది. మొత్తం ఐదు సార్లు తలపడగా పాక్ మూడు సార్లు విజయం సాధించింది. 2017ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌ను ఓడించే పాక్ విజేతగా నిలిచింది.మహమ్మద్ రిజ్వాన్, అఘా సల్మాన్, ఫకార్ జమాన్, బాబర్ ఆజామ్‌లతో పాక్ బ్యాటింగ్ లైనప్ పటిష్టంగా ఉంది. బాబర్ ఆజామ్ ఫామ్‌లో లేకపోవడం భారత్‌కు కలిసొచ్చే అంశం. షాహిన్ షా అఫ్రిది, నసీమ్ షా, హ్యారీస్ రౌఫ్‌లతో పేస్ విభాగం పటిష్టంగా ఉన్నప్పటికీ.. మేటి స్పిన్నర్లు లేకపోవడం భారత్‌కు కలిసొచ్చే అంశం. అబ్రార్ అహ్మద్, సల్మాన్ అఘాలను జాగ్రత్తగా ఆడి.. ఒత్తిడిని అధిగమిస్తే టీమిండియా విజయం ఖాయం.బంగ్లాదేశ్, పాకిస్థాన్ కంటే.. న్యూజిలాండ్‌తోనే టీమిండియాకు ప్రమాదం పొంచి ఉంది. ఎందుకంటే ఆ జట్టు సూపర్ ఫామ్‌లో ఉంది. పాకిస్థాన్ గడ్డపై ముక్కోణపు సిరీస్ గెలిచి జోష్‌లో ఉంది. డెవాన్ కాన్వే, విలియం యంగ్, టామ్ లాథమ్, కేన్ విలియమ్సన్, డారిల్ మిచెల్‌తో బ్యాటింగ్ లైనప్ బలంగా ఉండగా.. బౌలింగ్ విభాగం మరింత పటిష్టంగా ఉంది. ముఖ్యంగా మిచెల్ సాంట్నర్, గ్లేన్ ఫిలిప్స్ స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కోవడం టీమిండియా బ్యాటర్లకు సవాలే. సొంతగడ్డపై జరిగిన టెస్ట్ సిరీస్‌లో మిచెల్ సాంట్నర్ టీమిండియా పతనాన్ని శాసించాడు. మెరుగైన క్రికెట్ ఆడితే తప్పా.. న్యూజిలాండ్‌పై భారత్ విజయం సాధించలేదు. ఈ టోర్నీలో భారత్ సెమీఫైనల్ చేరాలంటే మూడింటికి మూడు మ్యాచ్‌లు గెలవాలి. లేదంటే సెమీస్ అవకాశాలు సంక్లిష్టంగా మారుతాయి. ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో ఇరు జట్లు ఒకే ఒక్కసారి తలపడగా న్యూజిలాండ్ విజయం సాధించింది.



## నా వల్లే ఈ ఓటమి: పాకిస్థాన్ కెప్టెన్

రాంగ్ టైమ్‌లో తాను ఔటవ్వడంతోనే ఓటమిపాలయ్యామని పాకిస్థాన్ కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్ అన్నాడు. తాను కాసేపు బ్యాటింగ్ చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేదని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ముందు సన్నాహకంగా జరిగిన ముక్కోణపు వన్డే సిరీస్‌లో పాకిస్థాన్ తేలిపోయింది. శుక్రవారం జరిగిన ఫైనల్లో సమష్టిగా రాణించిన న్యూజిలాండ్ 5 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసి విజేతగా నిలిచింది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 49.3 ఓవర్లలో 242 పరుగులకు కుప్పకూలింది. మహమ్మద్ రిజ్వాన్(76 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 46), సల్మాన్ అఘా(65 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 45) టాప్ స్కోరర్లుగా నిలిచారు. న్యూజిలాండ్ బౌలర్లలో విల్ ఓ రూర్కీ(4/43) నాలుగు వికెట్లతో పాక్ పతనాన్ని శాసించగా.. మైకేల్ బ్రేస్‌వెల్(2/38), మిచెల్ సాంట్నర్(2/20) రెండేసి వికెట్లు పడగొట్టారు. జాకోబ్ డఫ్ఫీ, నాథన్ స్మిత్ తలో వికెట్ తీసారు.అనంతరం న్యూజిలాండ్ 45.2 ఓవర్లలో 5 వికెట్లకు 243 పరుగులు చేసి గెలుపొందింది. డారిల్ మిచెల్(58 బంతుల్లో 6 ఫోర్లతో 57), టామ్ లాథమ్(64 బంతుల్లో 5 ఫోర్లతో 56) హాఫ్ సెంచరీలతో రాణించగా.. డెవాన్ కాన్వే(74 బంతుల్లో 5 ఫోర్లతో 48) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. పాకిస్థాన్ బౌలర్లలో నసీమ్ షా రెండు వికెట్లు తీయగా.. షాహిన్ షా అఫ్రిది, అబ్రర్ అహ్మద్, సల్మాన్ అఘా తలో వికెట్ తీసారు.ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన రిజ్వాన్.. బ్యాటింగ్ వైఫల్యంతో పాటు చెత్త ఫీల్డింగ్ తమ ఓటమిని శాసించిందని చెప్పాడు. మెగా టోర్నీకి ముందు తమ జట్టు ఫీల్డింగ్ మెరుగవ్వాల్సి ఉందని అభిప్రాయపడ్డాడు. 'పిచ్ బ్యాటింగ్‌కు కష్టంగా మారుతుందని భావించే ముందుగా బ్యాటింగ్ చేశాం. కానీ న్యూజిలాండ్ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోయిన తర్వాత నేను, సల్మాన్ కీలక భాగస్వామ్యాన్ని నమోదు చేశాం.260 పరుగుల లక్ష్యాన్ని నమోదు చేయాలనుకున్నాం. కానీ రాంగ్ టైమ్‌లో నేను ఔటయ్యాను. మా ఫీల్డింగ్ మెరుగవ్వాల్సిన అవసరం ఉంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు మేం మెరుగవ్వాల్సిన ఏకైక విభాగం ఫీల్డింగే. అబ్రర్ అద్భుతంగా రాణించాడు. మిగతవారు కూడా అతనిలా రాణించాలి. ముందుగా బ్యాటింగ్ చేసినప్పుడు ఒత్తిడిని అధిగమించాలి.'అని మహమ్మద్ రిజ్వాన్ చెప్పుకొచ్చాడు.



## 'విరాట్ కోహ్లీ జిందాబాద్'.. కరాచీ స్టేడియంలో రచ్చలేపిన పాకిస్థాన్ ఫ్యాన్స్

టీమిండియా స్టార్ బ్యాటర్, పరుగుల వీరుడు కింగ్ కోహ్లీకి ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సంగతి తెలిసిందే. దాయాది పాకిస్థాన్‌లోనూ అతడికి అభిమానులు ఉన్నారు. అక్కడి యువ క్రికెటర్లు కూడా కోహ్లీని ఆరాదిస్తుంటారు. అతడి నుంచి స్ఫూర్తి పొందుతుంటారు. అయితే తాజాగా మరోసారి ఈ విషయం నిరూపితమైంది. పాకిస్థాన్ లో విరాట్ అంటే అక్కడి యువతలో ఏ రేంజ్ లో అభిమానం ఉంటుందో తెలిసేలా ఓ వీడియో బయటకు వచ్చి తెగ చక్కర్లు కొడుతోంది. అందులో వందలాది మంది పాకిస్థానీ ఫ్యాన్స్ గుమిగూడి... విరాట్ కోహ్లీ జిందాబాద్ అంటూ ఛాంపియన్స్ ట్రోఫీ వేదిక దగ్గర హోరెత్తించారు!నాలుగు రోజుల్లో ప్రారంభం..ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్థాన్ వేదికగా మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 19 నుంచి మొదలు కానుంది. దీంతో ఈ మెగా ట్రోఫీ కోసం ఏర్పాట్లు చకచక సాగుతున్నాయి. ఈ ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్థాన్ లోని మూడు వేదికల్లో (టీమిండియా మ్యాచులు మినహా) నిర్వహించనున్నారు. లాహోర్, కరాచీ, రావల్పిండి వేదికగా మ్యాచులు జరగనున్నాయి. ఇప్పటికే ఈ స్టేడియాల రెనోవేషన్ పనులు కూడా దాదాపుగా అయిపోయాయి. కరాచీ స్టేడియంలో ట్రై సరీస్ ను కూడా నిర్వహించారు.అయితే తాజాగా కరాచీ స్టేడియంలో ఛాంపియన్స్ ట్రోఫీ ఓపెనింగ్ సెరమనీ నిర్వహించారు. ఈ వేడుకకు వేలాది మంది క్రికెట్ ఫ్యాన్స్ తరలివచ్చారు. స్టేడియం గేట్లు దూకి మరీ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే అక్కడి వచ్చిన వారిలో కోహ్లీ పాకిస్థానీ ఫ్యాన్స్ కూడా ఉన్నారని తెలుస్తోంది. అక్కడి వచ్చిన కొంతమంది యువత పాకిస్థాన్ లీగ్ లోని ఫ్రాంచైజీలు, పాక్ క్రికెటర్ల పేర్లు కాకుండా.. కోహ్లీ నామస్మరణతో హోరెత్తించారు. ఐపీఎల్ లో విరాట్ ప్రాతినిధ్యం వహిస్తోన్న జట్టు ఆర్సీబీ.. ఆర్సీబీ.. అంటూ రచ్చ లేపారు. కోహ్లీ.. కోహ్లీ.. విరాట్ కోహ్లీ జిందాబాద్.. అని తమ అభిమాని చాటుకున్నారు.ఈ క్రమంలోనే 'మీరు బాబర్ కోసం వచ్చారా.. కోహ్లీ కోసం వచ్చారా' అని అడగగా.. పలువురు అభిమానులు విరాట్ కోహ్లీ అనగా.. మరి కొంతమంది బాబర్ అని చెప్పుకొచ్చారు. గుంపులో నుంచి ఓ వ్యక్తి మాత్రం బయటకు వచ్చి.. "నా పేరు కరణ్.. నన్ను అందరూ కోహ్లీ అంటారు. విరాట్ కు నేను పెద్ద అభిమానిని. విరాట్ కోహ్లీ జిందాబాద్" అంటూ తన అభిమానాన్ని వ్యక్త పరిచాడు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.





## రోహిత్ శర్మపై వేటు.. కెప్టెన్‌గా స్టార్ ప్లేయర్!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ టెస్ట్ కెరీర్ ముగిసిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుతం ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం రోహిత్ శర్మ సిద్ధమయ్యాడు. ఈ టోర్నీ అనంతరం అతను అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ టోర్నీ అనంతరమే రోహిత్ శర్మ భవితవ్యంపై క్లారిటీ ఉంది. ఒకవేళ రిటైర్మెంట్ ప్రకటించకపోయినా.. టెస్ట్ ఫార్మాట్‌కు రోహిత్ శర్మ దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి.గతేడాదిగా టెస్ట్‌ల్లో రోహిత్ శర్మ దారుణంగా విఫలమయ్యాడు. అటు కెప్టెన్‌గా.. ఇట్టు బ్యాటర్‌గా తేలిపోయాడు. ఎన్నడూ లేని విధంగా ఘోర పరాజయాలను ఎదుర్కొన్నాడు. న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై మూడు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా క్లీన్ స్వీప్ అయ్యింది. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే సొంతగడ్డపై టీమిండియా వైట్ వాష్ అవ్వడం ఇదే తొలిసారి.అనంతరం బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కూడా టీమిండియా 1-3తో కోల్పోయింది. రోహిత్ శర్మ గైర్హాజరీలో బుమ్రా సారథ్యంలో విజయం సాధించిన టీమిండియా.. ఆ తర్వాత ఘోర పరాజయాలను చవిచూసింది. చివరకు రోహిత్ శర్మనే ఆఖరి టెస్ట్‌కు దూరంగా ఉండాల్సి వచ్చింది. ఈ ఘోర పరాజయాలతో టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను కూడా దక్కించుకోలేకపోయింది.గత 15 టెస్ట్ ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ శర్మ 164 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉంది. వరుసగా 6, 5, 23, 8, 2, 52, 0, 8, 18, 11, 3, 6, 10 పరుగులతో దారుణంగా విఫలమయ్యాడు. గతేడాది 14 టెస్ట్‌లు ఆడిన రోహిత్.. 24.76 సగటుతో 619 పరుగులు చేశాడు. ఇందులో రెండు శతకాలతో పాటు రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.ఈ పేలవ ప్రదర్శనతో రోహిత్ శర్మపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలకాలనే డిమాండ్ వ్యక్తమైంది. ఈ విమర్శలకు రోహిత్ శర్మ తన ఆటతో బదులిచ్చాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో శతకంతో చెలరేగి ఫామ్‌లోకి వచ్చాడు. వన్డేల్లో రాణించినా.. టెస్ట్‌ల్లో రోహిత్ కెరీర్ ముగిసినట్లేననే ప్రచారం జరుగుతోంది.ఈ ఏడాది జూన్ వరకు టీమిండియాకు టెస్ట్ సిరీస్‌లు లేవు. జూన్‌లో ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం టీమిండియా ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనకు రోహిత్ శర్మ దూరమవుతాడని ఓ వార్త సంస్థ పేర్కొంది. రోహిత్ శర్మ స్థానంలో జస్‌ప్రీత్ బుమ్రాను కెప్టెన్‌గా ఎంపిక చేయాలని అగార్కర్ సారథ్యంలోని భారత సెలెక్షన్ కమిటీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం బుమ్రా వెన్ను నొప్పితో భారత జట్టుకు దూరమయ్యాడు. అతను తిరిగి ఐపీఎల్ 2025 సీజన్‌తో రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే బుమ్రా తన సారథ్య సామర్థ్యాన్ని చాటుకున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో రెండు టెస్ట్‌ల్లో జట్టును నడిపించి ఒక విజయాన్నందించాడు.

## అతను లేకపోవడం టీమిండియాకు లోటే: ఇంగ్లండ్ మాజీ క్రికెటర్





స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా లేకుండా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 బరిలోకి దిగుతుండటం టీమిండియాకు లోటేనని ఇంగ్లండ్ మాజీ కోచ్ డేవిడ్ లాయిడ్ అన్నాడు. వరల్డ్ బెస్ట్ పేసర్ అయిన బుమ్రా జట్టులో ఉంటే టీమిండియా మరింత పటిష్టంగా ఉండేదని అభిప్రాయపడ్డాడు. వెన్నుగాయంతో ఈ టోర్నీకి జస్‌ప్రీత్ బుమ్రా దూరమైన విషయం తెలిసిందే.స్కానింగ్ రిపోర్ట్స్ సరిగ్గానే ఉన్నా.. మ్యాచ్ ఆడే ఫిట్‌నెస్ లేకపోవడంతో రిస్క్ తీసుకోకుండా బీసీసీఐ అతన్ని జట్టులో నుంచి తొలగించింది. అతని స్థానంలో యువ పేసర్ హర్షిత్ రాణాకు అవకాశం కల్పించింది. టీ20 స్పెషలిస్ట్, యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను కూడా జట్టులోకి తీసుకున్నారు. మహమ్మద్ షమీ టీమిండియా పేస్ విభాగాన్ని నడిపించనున్నాడు. టీమిండియా బౌలింగ్ విభాగంపై మాట్లాడిన డేవిడ్ లాయిడ్.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'జస్‌ప్రీత్ బుమ్రాను దూరమవ్వడం భారత్‌కు తీవ్ర లోటే. వరల్డ్ బెస్ట్ బౌలర్ అయిన బుమ్రా ఈ సారి ఆడటం లేదు. మహమ్మద్ షమీతో కలిసి యువ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ పవర్ ప్లేలో కొత్త బంతిని పంచుకునే ఛాన్స్ ఉంది. అయితే అర్ష్‌దీప్ సింగ్ టీ20 స్పెషలిస్ట్. కానీ ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే ఫార్మాట్. 10 ఓవర్లు బౌలింగ్ చేయాలి. అతనికి మరింత మ్యాచ్ ప్రాక్టీస్ ఇచ్చి ఉంటే బాగుండేది. ఎందుకంటే నాలుగు ఓవర్లకు 10 ఓవర్లకు చాలా తేడా ఉంటుంది.'అని లాయిడ్ చెప్పుకొచ్చాడు.ఫిబ్రవరి 19న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి తెరలేవనుండగా.. ఈ టోర్నీ కోసం టీమిండియా నేడే దుబాయ్ ఫ్లైట్ ఎక్కనుంది. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో టీమిండియా తొలి మ్యాచ్ ఆడనుంది. 23న భారత్ వర్సెస్ పాకిస్థాన్ మధ్య హైఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. మార్చి 2 న్యూజిలాండ్‌తో చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది.

## రిచా ఘోష్ విధ్వంసం.. ఓడిపోయే మ్యాచ్‌లో గెలిచిన ఆర్‌సీబీ!

వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) 2025 సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) శుభారంభం చేసింది. గుజరాత్ జెయింట్స్‌తో శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లో రిచా ఘోష్(27 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 64 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో ఆర్‌సీబీ సంచలన విజయాన్నందుకుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 201 పరుగుల భారీ స్కోర్ చేసింది. కెప్టెన్ అష్లే గార్డ్‌నర్(37 బంతుల్లో 3 ఫోర్లు, 8 సిక్స్‌లతో 79 నాటౌట్), బెత్ మూనీ(42 బంతుల్లో 8 ఫోర్లతో 56) కూడా హాఫ్ సెంచరీలతో రాణించగా.. డియోండ్ర డాటిన్(13 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 25) మెరుపులు మెరిపించింది. ఆర్‌సీబీ బౌలర్లలో రేణుకా సింగ్ రెండు వికెట్లు తీయగా.. కనిక అహుజ, జార్జియ వేర్‌హమ్, ప్రేమ రావత్ తలో వికెట్ తీసారు.అనంతరం ఆర్‌సీబీ 18.3 ఓవర్లలోనే 4 వికెట్లకు 202 పరుగులు చేసి గెలుపొందింది. కెప్టెన్ స్మృతి మంధాన(9), డానీ వ్యాట్(4) విఫలమైనా.. ఎల్లిస్ పెర్రీ(34 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 57), రిచా ఘోష్(27 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 64 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించి ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించారు.

# జుట్టు రాలడానికి అసలు కారణం ఇదే? వారంలో ఎన్ని సార్లు తలస్నానం చేయాలో తెలుసా?



తలస్నానం మన శరీర శుభ్రతకు, ఆరోగ్యానికి ముఖ్యమైది. ఇది జుట్టు ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. అయితే, వారానికి ఎన్ని సార్లు తలస్నానం చేయాలి? రోజూ చేయాలా? లేక తక్కువగా చేయాలా? అనే సందేహం చాలా మందిలో ఉంది. అయితే వ్యక్తిగత జీవనశైలి, వ్యక్తిగత జుట్టు రకం, తల చర్మ పరిస్థితి, ఆరోగ్య పరిస్థితి, వాతావరణం, జుట్టు రకాన్ని బట్టి మారవచ్చు. కొంత మందికి రోజూ తలస్నానం చేయడం అవసరం అయితే, మరికొందరికి వారానికి 2–3 సార్లు సరిపోతుంది తలస్నానం ఎంతవరకు అవసరం? జుట్టు ఆరోగ్యంగా, మెరిసేలా, ఒత్తుగా పెరగాలంటే సరైన షాంపూ ఫ్రీక్వెన్సీ పాటించడం అవసరం. ఎక్కువసార్లు తలస్నానం చేయడం వల్ల తలకు అవసరమైన సహజ తేమ పోయి, జుట్టు పొడిబారే అవకాశం ఉంది. తక్కువసార్లు చేస్తే చెమట, పొడిబారడం, వేళ్ళ మధ్య ధూళి చేరడం వల్ల జుట్టు నష్టాన్ని ఎదుర్కోవాల్సి రావచ్చు. జుట్టు రకాన్ని బట్టి తలస్నానం ఆయిల్ స్కాల్ప్ ఎక్కువ ఉన్నవారు వారానికి 3–4 సార్లు తలస్నానం చేయాలి.ఎక్కువ తైలం ఉత్పత్తి అయ్యే తల చర్మం ఉన్నవారు రోజువారీగా చేయడం మంచిది. తక్కువ కెమికల్స్ ఉన్న జెంటిల్ షాంపూ ఉపయోగించడం మంచిది. పొడిబారిన జుట్టు వారానికి 1–2 సార్లు మాత్రమే తలస్నానం చేయాలి. ఎక్కువసార్లు చేస్తే తల చర్మం తేమ కోల్పోయి, జుట్టు నరుసులు సులభంగా విరిగిపోవచ్చు. తేమను కాపాడే హెర్బల్ లేదా నేచురల్ షాంపూలు వాడాలి. మిశ్రమ జుట్టు ఇలాంటి వారు వారానికి 2–3 సార్లు తలస్నానం చేయడం సరిపోతుంది. తల చర్మం చిట్లకుండా ఉండటానికి కండిషనర్ వాడటం మంచిది. క్లోరీన్ లేదా ధూళి ఎక్కువగా ఉన్నవారు స్విమ్మింగ్ చేసే వ్యక్తులు తర్వాత వెంటనే తలస్నానం చేయాలి. ధూళి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పనిచేసే వారు వారానికి 3–4 సార్లు తలస్నానం చేయడం మంచిది. వాతావరణాన్ని బట్టి తలస్నానం చేయాలి. ముఖ్యంగా వేసవి కాలంలో చెమట ఎక్కువగా వదులుతుండటంతో వారానికి 3–4 సార్లు చేయడం మంచిది. చలికాలంలో జుట్టు పొడిబారకుండా ఉండేందుకు వారానికి 1–2 సార్లు మాత్రమే చేయడం ఉత్తమం. తలస్నానంపై అపోహలు రోజూ తలస్నానం చేయడం తప్పు కాదు కానీ, హార్ష్ షాంపూలను వాడితే తల చర్మం పొడిగా మారుతుంది. అంతే కాదు ఎక్కువ నీళ్లతో తలస్నానం చేయడం వల్ల జుట్టు ఎక్కువగా రాలిపోతుందనుకోవడం అపోహ మాత్రమే. సరైన షాంపూ, కండిషనర్ ఉపయోగించుకుంటే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. ఎక్కువగా చెమట పడే వారికి తలస్నానం తప్పనిసరి. కంట్రోల్ చేసే సూపర్ ఫుడ్ ఇదే.. ఇక టాబ్లెట్స్ పక్కన పెట్టేయండి!" తలస్నానం చేయడం ఎలా? తలస్నానం చేసేముందు కనీసం 30 నిమిషాల ముందు తైలాభ్యంగం చేయడం మంచిది. వేడి నీటితో తలస్నానం చేయకూడదు, గోరువెచ్చని నీరు ఉపయోగించాలి. కడిగిన తర్వాత మృదువైన టవల్‌తో తడిమి, జుట్టును తక్కువ వేడి గాలితో ఆరనివ్వాలి. హెయిర్ డ్రైయర్ ఎక్కువగా ఉపయోగించడం వల్ల జుట్టు బలహీనపడవచ్చు. తలస్నానం చేసిన తర్వాత సున్నితమైన హెర్బల్ హెయిర్ ఆయిల్ అప్లై చేయడం మంచిది. జుట్టు రకం, వాతావరణం, జీవనశైలి ఆధారంగా తలస్నానం ఫ్రీక్వెన్సీ మారుతుంది. అయితే జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే షాంపూ ఎంపిక, తేలికపాటి ఆయిల్ మసాజ్, తగినంత నీరు తాగడం, సమతుల్య ఆహారం తీసుకోవడం అవసరం. మందులు కలిగిన షాంపూలకు బదులుగా సహజమైన హెర్బల్ ఉత్పత్తులు ఉపయోగించడం ఉత్తమం. మీ తల చర్మానికి తగ్గట్టు షాంపూ ఎంపిక చేసుకుని, తగిన సమయంలో తలస్నానం చేయడం ఆరోగ్యకరం!


# బీపీని కంట్రోల్ చేసే సూపర్ ఫుడ్ ఇదే.. ఇక టాబ్లెట్స్ పక్కన పెట్టేయండి!

, లేదా ఫాక్స్ నట్స్ అనేది లోటస్ సీడ్స్ నుంచి తయారయ్యే పోషకాహారంతో నిండిన చిరుతిండిగా పరిగణించబడుతుంది. ఇది భారతీయ ఆహారపద్ధతిలో ప్రత్యేకమైన స్థానం సంపాదించింది. ముఖ్యంగా ఆయుర్వేదం మరియు యోగిక్ డైట్ లో మఖానా ఒక సూపర్ ఫుడ్‌గా ప్రాచుర్యం పొందింది. ఈ ఆకారం తక్కువ క్యాలరీలు, అధిక ప్రోటీన్, మంచి ఫైబర్, మరియు యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంది. మఖానా తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి, వాటిలో రక్తపోటును నియంత్రించడం కూడా ఒకటి. అధిక రక్తపోటుతో బాధపడుతున్నవారికి ఇది మంచి సహాయకారక ఆహారంగా సూచించబడుతుంది. రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది: మఖానాలో పోటాషియం అధికంగా, సోడియం తక్కువగా ఉంటుంది. అధిక రక్తపోటును తగ్గించడానికి, పొటాషియం కీలక పాత్ర పోషిస్తుంది. ఇది రక్తనాళాలను విస్తరింపజేసి, బ్లడ్ ప్రెజర్ నియంత్రణ లో సహాయపడుతుంది. అధిక సోడియం కలిగిన ఆహారాలను తగ్గించి, పొటాషియం అధికంగా ఉన్న మఖానా వంటి ఆహారాలను తీసుకుంటే హైపర్‌టెన్షన్ నియంత్రణలో ఉంటుంది. మఖానా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు ఉ ఫ్లేవనాయిడ్లు ఉండటంతో గుండెకు మేలుచేస్తుంది. అధిక రక్తపోటు గుండె సంబంధిత వ్యాధులకు ప్రధాన కారణం, కాబట్టి మఖానా తినడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. డయాబెటీస్ నియంత్రణ: మఖానాలో లో గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహంతో బాధపడుతున్నవారు దీన్ని స్వల్ప మోతాదులో తీసుకుంటే ఇన్సులిన్ రెసిస్టెన్స్ తగ్గుతుంది. తక్కువ క్యాలరీలు, ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల మఖానా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది పొట్ట నిండిన భావన కలిగించడంతో జంక్ ఫుడ్ తినే అలవాటు తగ్గుతుంది. మెటబాలిజాన్ని మెరుగుపరచడం వల్ల కొవ్వును త్వరగా కరుగించడానికి సహాయపడుతుంది. మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: మఖానాలో అధికంగా యాంటీఆక్సిడెంట్లు ఉండటంతో టాక్సిన్లు బయటికి వెళ్లి మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తపోటును తగ్గించడం మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. హార్మోన్ల సమతుల్యత ఉ ఫెర్టిలిటీ మెరుగుదల మఖానాలో ఫైటోన్యూట్రియంట్లు ఉండటంతో హార్మోన్ల సమతుల్యతకు సహాయపడుతుంది. పురుషుల ఉ స్త్రీల ఫెర్టిలిటీ మెరుగుపరిచే గుణాలు మఖానాలో ఉన్నాయి. ఇది ఖఅూా సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. తగ్గిస్తుంది: మఖానాలో మెగ్నీషియం, కాల్షియం, మరియు ప్రోటీన్ ఎక్కువగా ఉండటంతో నరాల ఆరోగ్యాన్ని మెరుగుపరచి, మెదడు పనితీరును బలపరుస్తుంది. ఒత్తిడి, ఆందోళన , మూడ్ స్వింగ్స్ తగ్గించడానికి మఖానా మంచిది. అయితే రోజుకు 30–50 గ్రాముల మఖానా తీసుకోవడం ఉత్తమం. రోస్టెడ్ మఖానా తినవచ్చు.దీనిలో బాదం, నేరేడు, మరియు తేనెతో కలిపి తీసుకోవచ్చు. సూప్స్, కర్రీలు, కీచడిలో ఉపయోగించవచ్చు. మఖానా పౌడర్ పాలలో కలిపి తీసుకోవచ్చు.




# కళ్ళు మసకబారటం వెనుక కారణాలు ఇవే... జాగ్రత్త!


సర్వేంద్రియానాం నయనం ప్రధానం అంటారు. అన్ని ఇంద్రియాలలోకి కళ్ళు చాలా ముఖ్యమైనవి. మనకు చూపు సరిగా ఉంటేనే ఏ పనైనా చేయగలుగుతాం. అటువంటి కళ్ళ విషయంలో ఎప్పుడూ నిర్లక్ష్యంగా ఉండడం మంచిది కాదు. కళ్ళ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే ఒక్కోసారి చూపుకే ప్రమాదం వస్తుంది. చాలామందికి ఒక్కోసారి చూపు మసక మసకగా కనిపిస్తూ ఉంటుంది. అందుకు ఎన్నో కారణాలు ఉంటాయి. కళ్ళు మసకబారటం వెనుక కారణాలు చూపు మసక సమస్య ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. అసలు ఎందుకు కళ్ళు మసకబారతాయి అంటే.. అనేక కారణాలతో కళ్ళు మసకబారే సమస్య వస్తుంది. కళ్ళల్లో శుక్లాలు ఉన్నా, గ్లోకోమా వంటి సమస్యలతో బాధపడుతున్న, మయోపియా, హైపర్ మెట్రోపియా వంటి కంటి సమస్యల వల్ల కళ్ళు మసకబారుతాయి. అంతేకాదు డయాబెటిస్ బాధితులకు కళ్ళు మసకబారే సమస్య వస్తుంది. డయాబెటిస్ కంటిలోని రక్తనాళాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల కూడా చూపు మసకబారుతుంది. మందులు, ఈ లోపాలతోనూ కళ్ళు మసకబారే సమస్య అంతేకాదు అధిక రక్తపోటు కంటినరాలను దెబ్బతీస్తుంది. దీని వల్ల కూడా చూపు మసకబారుతుంది. ఇక మనం ఉపయోగించే కొన్ని రకాల మందులు కళ్ళు మసకగా కనిపించేలా చేస్తాయి. ఈ సమయంలో వెంటనే డాక్టర్ ను సంప్రదిస్తే మంచిది. అంతేకాదు విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఈ వంటి కొన్ని విటమిన్ల లోపం వల్ల కూడా కళ్ళు మసక బారుతాయి. కంటి చూపు తగ్గటం వెనుక ఈ సమస్యలు కొంతమంది శరీరంలో నీటి శాతం తగ్గడం వల్ల కూడా కళ్ళు మసకగా కనిపిస్తాయి. అందుకే నీళ్లు ఎక్కువగా తాగాలి. కళ్ళ చూపు మందగించటం వెనుక ఇంకా ఎన్నో కారణాలు ఉంటాయి. చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడుతూ ఉంటారు. తగినంత నిద్ర లేకపోవడం వల్ల కూడా కళ్ళు మసకగా కనిపిస్తాయి.




# రోటి పచ్చళ్ళలో ఫుల్ పోషకాలు.. రోటి పచ్చళ్ళతో ఆరోగ్య ప్రయోజనాలివే!



చాలామంది పచ్చళ్ళు తినడాన్ని ఇష్టపడతారు. ప్రతిరోజు భోజనంలో పచ్చడి లేనిదే వాళ్లకి భోజనం పూర్తికాదు. బయట హోటల్లో భోంచేసినా కూడా కచ్చితంగా పచ్చళ్ళ కోసం వెతుక్కుంటూ ఉంటారు. అయితే పచ్చళ్ళు తినడం మంచిదేనా? ఎటువంటి పచ్చళ్ళు తినాలి? పచ్చళ్ళు తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమైనా ఉన్నాయా? అనేవి ప్రతి ఒక్కరు కచ్చితంగా తెలుసుకోవాలి. రోటి పచ్చళ్ళతో ఆరోగ్యం మన భారతీయ వంటలలో పచ్చళ్లకు ప్రత్యేక స్థానం ఉంది. పచ్చళ్ల ద్వారా మన శరీరానికి కావలసిన పోషకాలు అందుతాయి. అందుకే వారంలో కనీసం మూడు సార్లు ఏదో ఒక పచ్చడిని ఆహారంలో భాగంగా చేసుకోవాలని చెబుతారు. అయితే నిలువ పచ్చళ్ల కంటే రోటి పచ్చళ్ళతో ఆరోగ్యం బాగుంటుందని రోటి పచ్చళ్ళు మన శరీరానికి కావాల్సిన పోషకాలను ఇస్తాయని చెబుతున్నారు పోషకాహార నిపుణులు రోటి పచ్చళ్ళు ఇలా చేసి తింటేనే బాగుంటుంది అయితే రోటి పచ్చళ్లను చేసుకునే వారు మిక్సీలు, వెట్ గ్రైండర్లలో కాకుండా రోట్లోనే దంచుకుని చేసుకుంటే బాగుంటుంది. రోట్లో దంచి చేసిన పచ్చళ్ళ లో ఆయా కూరగాయలకు సంబంధించిన పోషకాలన్నీ నిక్షిప్తమై ఉంటాయి. రోట్లో చేసిన పచ్చడిని తినడం వల్ల ఆ పదార్థాలలో ఉన్న సుగుణాలన్నీ మన శరీరానికి అందుతాయి. రుచి కూడా అద్భుతంగా ఉంటుంది. రోటి పచ్చళ్ళు తింటే ఈ ప్రయోజనాలు ఇక రోటి పచ్చళ్లను తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే రోటి పచ్చళ్ళు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగు పరుస్తాయి.తద్వారా శరీరంలోని కణాలు రక్తంలోని గ్లూకోస్ ను మరింత సమర్థంగా ఉపయోగించుకుంటాయి. థైరాయిడ్ సమస్యతో బాధపడేవారు విపరీతమైన అలసటకు గురవుతారు. అటువంటివారు రోటి పచ్చళ్ళు తినడం వల్ల ఆ అలసట దూరమవుతుంది. రోటి పచ్చళ్ళతో ఆరోగ్యం అజీర్తి వంటి సమస్యలతో బాధపడేవారికి రోటి పచ్చళ్ళు మంచి ప్రత్యామ్నాయంగా కనిపిస్తాయి. ఇవి జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి. రోటి పచ్చళ్లను తినడం వల్ల మన శరీరంలో విటమిన్ డి, విటమిన్ బి 12 వంటి లోపాలు తగ్గుతాయి. గుండె ఆరోగ్యానికి రోటి పచ్చళ్ళు ఎంతగానో ఉపయోగపడతాయి. కొలెస్ట్రాల్ తో బాధపడేవారు రోటి పచ్చళ్ళతో చెడు కొలెస్ట్రాల్ బారి నుండి కాపాడుకోవచ్చు .' రోటి పచ్చళ్ళలో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలం రోటి పచ్చళ్ళ కోసం ఉపయోగించే ఆకుకూరలు, కూరగాయలు, వెల్లుల్లి, అల్లం వంటి వాటిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండడం వల్ల ఇవి మన శరీరానికి కావలసిన మంచి కొవ్వును ఇచ్చి చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. అయితే రోటి పచ్చళ్లను తినేవారు అందులో కాస్త ఉప్పుకారాలు తక్కువ వేసుకుని తింటే మంచిది. ఇక ప్రెగ్నెన్సీ కోసం ప్లాన్ చేసుకునేవారు సంతానలేమి సమస్యలతో బాధపడే వారు కూడా రోటి పచ్చళ్లను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.




# గోల్డెన్ ఛాన్స్ అందుకున్న శర్వరి




నజీరుద్దీన్ షా, వేదంగ్ రైనా, దిల్జిత్ దోసాంజ్ ప్రధాన పాత్రల్లో ఓ సినిమా తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో మరో మాస్టర్‌పీస్‌ను అందించాలని డైరెక్టర్ ఇంతియాజ్ అలీ ప్లాన్ చేస్తున్నాడు. సినిమాను ఈ వేసవిలో సెట్స్ పైకి తీసుకెళ్లి షూటింగ్ మొదలుపెట్టి నెక్ట్స్ ఇయర్ వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేయాలని చూస్తున్నారట. . ఈ సినిమాలోని హీరోయిన్ పాత్రకు శర్వరి అయితే సరిగ్గా సెట్ అవుతుందని ఆమెను ఎంపిక చేశారట చిత్ర మేకర్స్. ఇంతియాజ్ రాసుకున్న పాత్రకు శర్వరి అయితేనే సరిగ్గా సరిపోతుందని అందరూ భావిస్తున్నారట. శర్వరి గురించి ఆడియన్స్ కు ప్రత్యేక పరిచయం చేయనక్కర్లేదు. ంశర్వరి గత కొన్నేళ్లుగా బాలీవుడ్ లో పలు సినిమాల్లో నటించింది. ఆమె నటించిన సినిమాల్లో వేదా, బంటీ ఔర్ బబ్లీ2 మరియు ముంజ్యా సినిమాలు బాగా గుర్తింపు తెచ్చుకున్నాయి. శర్వరి నటించిన అన్ని సినిమాల్లో ముంజ్యా సినిమా మాత్రమే బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ ను వసూలు చేయడంతో పాటూ విమర్శకుల ప్రశంసలను కూడా అందుకుంది. అయినప్పటికీ శర్వరి నుంచి ఇప్పటివరకు అద్భుతమైన నటన ఇప్పటివరకు ఏ సినిమాలోనూ చూడలేదు. అయితే ఇంతియాజ్ అలీ ఎప్పుడూ తన సినిమాల్లో హీరోయిన్ పాత్రలపైనే ఎక్కువ దృష్టి పెడతాడు. ఆయన గత సినిమాలు తమాషా, హైవే, జబ్ వి మెట్, లవ్ ఆజ్ కల్ లో హీరోయిన్ పాత్ర బాగా హైలైట్ అయిన విషయం తెలిసిందే. అలాంటి డైరెక్టర్ తో కలిసి పని చేయాల్సి రావడం నిజంగా శర్వరికి చాలా మంచి అవకాశం. అమ్మడు తన నటనను మొత్తం ఈ సినిమాలో చూపించే అవకాశం వచ్చిందంటే గోల్డెన్ ఛాన్స్ అనే చెప్పాలి. మరి ఇంతియాజ్ అలీ చేస్తున్న ఈ హార్ట్ టచింగ్ లవ్ స్టోరీని ఆడియన్స్ ఎంత మేరకు మెచ్చుకుంటారో చూడాలి.



# 'ఫౌజీ'లో ప్రభాస్ లుక్... కొంచెం ఇష్టం, కొంచెం కష్టం!

ప్రభాస్ ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' సినిమాలో నటిస్తున్నాడు. ఈ సమ్మర్‌లోనే సినిమాను విడుదల చేయాలని దర్శకుడు మారుతి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా ఈ సినిమా వార్తల్లో ఉంది. ఎట్టకేలకు షూటింగ్ ముగింపు దశకు చేరిందని సమాచారం అందుతోంది. మరోవైపు ప్రభాస్ 'ఫౌజీ' సినిమాలో నటిస్తున్నాడు. సీతారామం చిత్ర దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఫౌజీ నుంచి అధికారికంగా ఫస్ట్ లుక్ రాలేదు. కానీ తాజాగా ఈ సినిమాలో అనుపమ్ ఖేర్ నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటన చేసిన సమయంలో ప్రభాస్ లుక్ రివీల్ అయ్యింది.అనుపమ్ ఖేర్‌తో కలిసి దర్శకుడు హను రాఘవపూడి, హీరో ప్రభాస్‌లు కెమెరాకు ఫోజ్ ఇచ్చి ఆ ఫోటోను షేర్ చేశారు. ఫౌజీ సినిమాలో అనుపమ్ ఖేర్ ఎంట్రీతో అంచనాలు మరింతగా పెరగడం ఖాయం. బాలీవుడ్‌లోనూ సినిమాకు మంచి బజ్ క్రియేట్ అవుతుందనే నమ్మకం వ్యక్తం అవుతుంది. ఇలాంటి సమయంలో ప్రభాస్ లుక్ గురించి భిన్న స్పందన వస్తోంది. కొందరు ప్రభాస్‌ను మునుపటి అవతారంలో చూస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ మధ్య కాలంలో ప్రభాస్ ను ఇంత క్లాస్ లుక్‌లో చూడలేదని, కచ్చితంగా ఫౌజీలో ఆయన నటన, లుక్ హైలైట్‌గా నిలుస్తాయనే నమ్మకంను వ్యక్తం చేస్తున్నార మరికొందరు మాత్రం ప్రభాస్ లుక్ విషయంలో పెదవి విరుస్తున్నారు. ఫోటోలో ప్రభాస్ కాస్త బరువు పెరిగినట్లు కనిపిస్తున్నారు. ఆయన కల్కి సినిమాలో కాస్త సన్నగా కనిపించాడు. అలాగే రాజాసాబ్‌లోనూ సన్నగా కనిపించబోతున్నాడు. కానీ ఫౌజీలో మాత్రం ఇలా లావుగా ఎందుకు కనిపించబోతున్నాడు అంటూ ఫ్యాన్స్ ప్రశ్నిస్తున్నారు. ఆర్మీ ఆఫీసర్ గా ప్రభాస్‌ను దర్శకుడు హను రాఘవపూడి చూపించబోతున్న విషయం తెల్సిందే. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమాలో ప్రభాస్ లుక్ విషయంలో మరింత స్పష్టత



ఇవ్వాలని, త్వరలోనే అధికారికంగా ఫస్ట్ లుక్‌ను విడుదల చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'ఫౌజీ' సినిమాలో ప్రభాస్‌కి జోడీగా సోషల్ మీడియా సెలబ్రెటీ ఇమాన్వీ నటిస్తోంది. ఆమెకు ఇదే మొదటి సినిమా అనే విషయం తెల్సిందే. ప్రభాస్‌కి జోడీగా ఇమాన్వీ నటించబోతున్న నేపథ్యంలో అంచనాలు మరింతగా పెరిగాయి. సినిమా పూజా కార్యక్రమాల్లో ఇమాన్వీ, ప్రభాస్‌ను జోడీగా చూశాం. ఆ సమయంలోనే ఇద్దరి జోడీకి మంచి క్రేజ్ దక్కింది. ప్రభాస్ ఈ రెండు సినిమాలు మాత్రమే కాకుండా ఈ ఏడాది చివరి వరకు 'స్పిరిట్' సినిమాను మొదలు పెట్టబోతున్నాడు. మరో వైపు సలార్, కల్కి సీక్వెల్ సినిమాల షూటింగ్‌లు ప్రారంభం కావాల్సి ఉన్నాయి.

# సలార్ 2 మరింత లేట్..!


రెబల్ స్టార్ ప్రభాస్ వరుస సినిమాలైతే కమిట్ అవుతున్నాడు కానీ వాటికి సంబంధించిన షూటింగ్స్ మాత్రం లేట్ అవుతూ వస్తుంది. ప్రభాస్ రాజా సాబ్ సినిమా ఇప్పటికే సెట్స్ మీదకు వెళ్లి రెండేళ్లు అవుతుంది. ఆ సినిమా అసలైతే ఏప్రిల్ లో రిలీజ్ అనుకున్నా ఇప్పుడు ఆ డేట్ కష్టమే అని తెలుస్తుంది. ఇక మరోపక్క హను రాఘవపూడితో ఫౌజీ సినిమా కూడా సెట్స్ మీద ఉంది. రాజా సాబ్ చివరి దశకు చేరుకోగా ఫౌజీ సినిమాను కూడా శరవేగంగా షూట్ చేస్తున్నాడు ప్రభాస్. ఇక నెక్ట్స్ ప్రభాస్ సందీప్ వంగ డైరెక్షన్ లో చేయబోతున్న స్పిరిట్ సినిమాను కూడా త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లబోతుందని తెలుస్తుంది. దీనితో పాటు కల్కి 2 కూడా చేయాల్సి ఉంది. ఐతే స్పిరిట్ సినిమా ఈ ఇయర్ ఎండింగ్ లో మొదలై నెక్ట్స్ ఇయర్ ఎండింగ్ వరకు షూట్ జరుగుతుంది. మధ్యలో కల్కి 2 ని మొదలు పెట్టి దాన్ని పూర్తి చేస్తాడని తెలుస్తుంది. ఐతే ప్రభాస్ సినిమాల లిస్ట్ లో ఇంకా సలార్ 2 కూడా ఉంది. సలార్ 2 సినిమా ను ప్రశాంత్ నీల్ సలార్ 1 కన్నా భారీగా తెరకెక్కించే ప్లానింగ్ లో ఉన్నాడు.ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్ తో సినిమాకు రెడీ అవుతున్నాడు. తారక్ డేట్స్ ఇవ్వడమే ఆలస్యం సినిమాను మొదలు పెట్టబోతున్నాడు. ఐతే ఈ సినిమా ఎలా లేదన్నా కూడా రెండేళ్లు పట్టే ఛాన్స్ ఉంది. సో సలార్ 2 కన్నా ముందు ఎన్టీఆర్ సినిమా చేస్తాడు. ఐతే తారక్ సినిమా కూడా రెండు భాగాలు చేసే ఆలోచన ఉన్నట్టు తెలుస్తుంది. సో ఎలా లేదన్నా సలార్ 2 సినిమా 2028 లోనే సెట్స్ మీదకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. వీటితో పాటు ప్రభాస్ దిల్ రాజు తో ఒక సినిమా ప్లానింగ్ లో ఉన్నాడు. ఐతే ఆ సినిమా కూడా ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో ఉంటుందన్న టాక్ వినిపిస్తుంది. సో ఐదారేళ్ల దాకా ప్రభాస్ కొత్త సినిమా కమిట్ అయ్యే ఛాన్స్ లేకుండా ఫుల్ బిజీ అయ్యాడని చెప్పొచ్చు. రాబోయే సినిమాలన్నీ కూడా నెక్ట్స్ లెవెల్ అనిపించేలా ఉన్నాయి. ఐతే ఈ సినిమాలన్నీ కూడా రెబల్ ఫ్యాన్స్ అందరికీ కూడా ఫుల్ మాస్ ఫీస్ట్ అందిస్తాయని చెప్పొచ్చు. ప్రభాస్ సినిమాల లైనప్ చూసి ఫ్యాన్స్ కి సూపర్ కిక్ వస్తుంది. లెక్క తప్పకుండా పాన్ ఇండియా రేంజ్ లో తన ఫాం కొనసాగించాలని చూస్తున్నాడు ప్రభాస్.



# అల్లు అర్జున్– త్రివిక్రమ్ మూవీ లేటెస్ట్ అప్డేట్




పుష్ప సినిమాతో తన క్రేజ్ ను నేషనల్ లెవెల్ లో పెంచుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప2 తో దాన్ని ఇంటర్నేషనల్ లెవెల్ కు తీసుకెళ్లాడు. పుష్ప ఫ్రాంచైజ్ సినిమాలతో బన్నీ మార్కెట్, ఫాలోయింగ్ చాలా బాగా పెరిగింది. సౌత్, నార్త్ అని తేడా లేకుండా వరల్డ్ వైడ్ గా పుష్ప రాజ్ తన సత్తా చాటాడు. పుష్ప2 సినిమా రూ.1800 కోట్లు వసూలు చేసి ఎన్నో రికార్డులను సృష్టించింది. దీంతో బన్నీ తర్వాత ఎవరితో చేస్తాడా అనే ఆసక్తి అందరికీ పెరిగిపోయింది. పుష్ప2 రిలీజ్ కు ముందు బన్నీ పుష్ప3 చేస్తాడన్నారు కానీ అది ఇప్పట్లో సెట్స్ పైకి వెళ్లదని తేలిపోయింది. ఈ నేపథ్యంలో బన్నీ తర్వాత చేయబోయే డైరెక్టర్ల లిస్టులో మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ పేరుతో పాటూ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ పేరు వినిపిస్తుంది బన్నీ– త్రివిక్రమ్ కాంబినేషన్ లో సినిమా రానున్నట్టు మేకర్స్ ఎప్పుడో అనౌన్స్ చేశారు. కానీ సడెన్ గా అట్లీ లైన్ లోకి రావడం, అట్లీ చెప్పిన కథ బన్నీకి సంతృప్తిని ఇవ్వకపోవడంతో ఆ కథను అట్లీ వేరే హీరోతో చేయాలనుకోవడం, మళ్లీ రీసెంట్ గా అట్లీ బన్నీకి కథ చెప్పాడని వార్తలు రావడంతో బన్నీ తర్వాతి సినిమాను ఎవరితో చేయనున్నాడనేది అయోమయంగా మారింది. అయితే అల్లు అర్జున్ తన తర్వాతి సినిమాను త్రివిక్రమ్ తోనే చేస్తున్నాడని సమాచారం. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ శరవేగంగా జరుగుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, రీసెంట్ గానే త్రివిక్రమ్, అల్లు అర్జున్ ను కలిసి సినిమాకు సంబంధించిన ఫుల్ నెరేషన్ ఇచ్చినట్టు తెలుస్తోంది. మైథలాజికల్ పీరియడ్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ సినిమాలో బన్నీ నెవర్ బిఫోర్ లుక్ లో కనిపిస్తాడని చెప్తున్నారు. హారికా హాసినీ క్రియేషన్స్ బ్యానర్ లో సూర్యదేవర రాధాకృష్ణ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మించనున్నాడు.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**